



**కమ్యూనిస్టులను లేకుండా చేసే కుట్ర**

# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

**ఎన్నికల సమయంలోనే పార్టీలు**




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 02 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 30 డిసెంబర్ 2025




## ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

**- పలు రైళ్ల రాకపోకల్లో ఆలస్యం**

**విశాఖపట్నం,డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి వద్ద ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లే పలు రైళ్లతో పాటు విశాఖకు రావాల్సిన మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లాల్సిన ఉదయ్ ఎక్స్‌ప్రెస్, పూరీ-తిరుపతి, ఈస్ట్‌కోస్ట్, బెంగళూరు హంసఫర్, షాలిమార్-చర్లపల్లి(18045), విశాఖ-లింగంపల్లి (12805), విశాఖ-గుంటూరు

మిగతా2లో...

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

**హాజరైన సిఎం రేవంత్, విపక్షనేత కెసిఆర్**

**కెసిఆర్‌కు నమస్కరించి ఆరోగ్యంపై సిఎం వాకబు**

**కెసిఆర్‌ను కలిసి పలకరించిన మంత్రులు**

**కెసిఆర్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు**

**అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు**




**హైదరాబాద్,డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా సంతాప తీర్మానాలు ప్రవేశపె ట్టారు. దివంగత నేత రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డికి సభ సంతాపం ప్రకటించింది. మరోవైపు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. వారిని పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముట్టడిస్తారనే సమాచా రంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అలాగే అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో మూ డంచెల భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యి మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ సమావేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కేసీఆర్ వద్దకు రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా అని పలకరించారు. ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ఆయనకు పలకరించి అభివాదం

మిగతా2లో...

## ఆరావళిపై ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రం స్టే

**కొత్తకమిటీతో ఆరావాళిపై అధ్యయనానికి ఆదేశం**



**న్యూఢిల్లీ,డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆరావళి పర్వత శ్రేణుల్లో మైనింగ్ వివాదంపై సిజెఐ జస్టిస్ సూర్యకాంత నేతృత్వంలో సోమవారం విచారణ సందర్భంగా కీలక నిర్ణయం ప్రకటించింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కు తీసుకుంది. ఇటీవల ఆరావళి కొండలకు ఆమోదించిన నిర్వచనాలకు సంబంధించిన కొన్ని వివరణలు అవసరమని సుప్రీం కోర్టు సోమవారం పేర్కొంది, అదే సమయంలో ఈ అంశంపై గత నెలలో జారీ చేసిన తీర్పుపై స్టే విధించింది. గతంలో అధికారులతో కూడిన కమిటీ చేసిన సిఫార్సుల పర్యావరణ ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి

మిగతా2లో...

## కొండగట్టుకు రానున్న పవన్ కళ్యాణ్

**3న డిప్యూటి సిఎం షెడ్యూల్ ఖరారు**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**





## ప్రాణాంతకంగా చైనా మాంజా



చైనా మాంజా తగిలి యువకుడి గొంతుకు గాయం

**హైదరాబాద్,డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరంలో చైనా మాంజా ఆందోళన కలిగిస్తోంది. చైనా మాంజాలు ప్రాణాలు తీస్తున్నాయనే

మిగతా2లో...



## వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

**సత్తా చాటిన కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసి**

**ఎక్స్ వేదికగా అభినందించిన సిఎం చంద్రబాబు**

**అమరావతి,డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎఫ్ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన చెస్ క్రీడాకారులు కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసి తమ సత్తా చాటారు. ఈ పోటీల్లో వీరు కాంస్య

మిగతా2లో...

# పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం

**పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నిర్లక్ష్యం**

**డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు**

**పైగా 90శాతం పనులు పూర్తయ్యాయనే దుష్ప్రచారం**

**సాగునీటి జలాలపై చర్చలో మండిపడ్డ మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్,డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన తీరుపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందని, ఇప్పుడు తమ ప్రభుత్వంపై బురద జల్లడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు.ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వ చేతకానితనాన్ని మంత్రి ఎండగట్టారు. 2015లో ఈ ప్రాజెక్టు కోసం జీవో జారీ చేసినప్పటికీ, కేంద్ర జల సంఘానికి డీపీఆర్ సమర్పించడానికి నాటి ప్రభుత్వానికి ఏడేళ్ల మూడు నెలల సమయం పట్టిందని ఎద్దేవా చేశారు. ఆశ్చర్యకరంగా, డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు చేశారని, ఇది వారి పాలనలోని అస్తవ్యస్త విధానాలకు నిదర్శనమని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టి, దాని సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచిన కేసీఆర్.. పాలమూరు రంగారెడ్డి విషయంలో మాత్రం వివక్ష చూపారని ఉత్తమ్ ఆరోపించారు.

మిగతా2లో...

## తిరుమలలో భారీగా ఏర్పాట్లు

**మరోమారు పరిశీలించిన ఛైర్మన్**



**తిరుమల,డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తిరుమలలో ఉత్తర ద్వార దర్శనానికి తితిదే విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. వేకువజామునే వివిఐపిల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.నేటి నుంచి శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా తిరుమలకు రానున్నారు. ఈ నేపథ్యంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. తితిదే సీవీఎస్వో, జిల్లా ఎస్పీ, చీఫ్ ఇంజినీర్, పలు విభాగాల అధికారులు బీఆర్ నాయుడు వెంట ఉన్నారు. శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ క్యూలైన్

మిగతా2లో...

## యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు



**ప్రతి గడపకు చేరేలా బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్'**

**అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్,డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇవాళ తెలంగాణ గర్వించదగ్గ రోజు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'ప్రజా ప్రభుత్వం' దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక అద్భుతమైన ప్రయోగానికి శ్రీకారం చుట్టిందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ ఎలా చేరుతున్నాయో ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను మన యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో పెట్టాం అన్నారు.తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన ఈ 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' కేవలం ఒక పోటీ మాత్రమే కాదు.. ఇది మన యువత మేధస్సుకు, సృజనాత్మకతకు ఒక గొప్ప వేదికన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి, ముఖ్యంగా మారుమూల గ్రామాల నుండి వచ్చిన ఎంట్రీలను చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉందన్నారు.

మిగతా2లో...

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్

**సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ**

**అందుకు ఎంపిటిసి, జడ్పిటిసిలపై వెనకడుగు**

**తెలంగాణ తెచ్చిన నేతగా కెసిఆర్‌ను గౌరవించాలి**

**మీడియా చిట్‌చాట్‌లో బిఆర్ఎస్ నేత కెటిఆర్**



# ఆరావళిపై ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రం స్టే

(మొదటి పేజీ తరువాయి)

నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తామని కోర్టు పేర్కొంది. ఆరావళి కొండల నిర్వచనంపై దాఖలైన సమస్యపై సుమోటో కేసులో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 100 మీటర్లలోపు ఎత్తు ఉన్న ఆరావళి పర్వతాల వద్ద మైనింగ్‌కు గతంలో అనుమతులు ఇచ్చింది సుప్రీంకోర్టు. తాజాగా గతంలో ఇచ్చిన ఆదేశాలపై స్టే విధిస్తూ నేడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణపరంగా పలు రాష్ట్రాలకు రక్షణ కవచంగా ఉన్న ఆరావళి పర్వతాలపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిర్వచనానికి సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ కొత్త నిర్వచనం జాతీయస్థాయిలో దుమారం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. గత నెల తాను ఇచ్చిన ఆదేశాలను సోమవారం నిలిపివేసింది. 'కోర్టు ఆదేశాలు, కమిటీ సిఫార్సులు నిలిపివేయడం అవసరమని మేం భావిస్తున్నాం. కొత్త కమిటీ ఏర్పాటయ్యేవరకు ఈ స్టే అమల్లో ఉంటుంది' అని ధర్మాసనం పేర్కొంది. కొత్త నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేయాలని ఆదేశించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం, సంబంధిత రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 21కి వాయిదా వేసింది. దేశంలోనే అతిపురాతన పర్వతశ్రేణి ఆరావళి. ఇక్కడ అక్రమంగా పొందిన అనుమతులతో అడ్డగోలుగా మైనింగ్ జరుగుతోందని ఎప్పటినుంచో ఆందోళన ఉంది. ఇలాంటి సమయంలో 100 మీటర్లు... అంటే 328 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్నవి మాత్రమే పర్వతాలంటూ కేంద్రం కొత్త నిర్వచనం చెప్పింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్‌కు అనుమతించింది. దీనివల్ల హరియాణా, రాజస్థాన్, గుజరాత్, దిల్లీకి ముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆరావళి పర్వత శ్రేణులు ఉన్న రాష్ట్రాలు కొత్తగా మైనింగ్ లీజులేవీ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిషేధం విధించింది. గుజరాత్ నుంచి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వరకూ విస్తరించి ఉన్న ఆరావళి పర్వత శ్రేణుల సమగ్రతను పరిరక్షించేందుకు, గనుల అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్న సంగతి తెలిసిందే.

విచారణ సందర్భంగా తాత్కాలిక దరఖాస్తు దారుల ప్రవర్తనపై సీజెఐ తీవ్ర అసంతృప్తి చెందారు. ఆరావళి పర్వతాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, పర్యావరణ ముప్పునకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కమిటీకి సూచించింది.

ఈ కేసు ను జనవరి 21న వివరణాత్మకంగా విచారణ చేపట్టా లని కోర్టు ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసి టర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు. జీహెచ్‌ఎంసీలో ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీల విలీనం, జీహెచ్ఎంసీ పరిధి పెరిగినందున వార్డుల సంఖ్య 150 నుంచి 300కి పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు, తెలంగాణ జీఎస్‌టీ సవరణ, ఉద్యోగుల హేతుబద్ధీకరణ తదితర అంశాలకు చట్టబద్ధత కల్పించనున్నారు. తొలిరోజు సభ వాయిదా అనంతరం బీఏసీ సమావేశం నిర్వహించనున్నారు. శాసనసభ, మండలి ఎన్నిరోజులపాటు నిర్వహించాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనం అయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. కేసీఆర్ సోమవారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి వచ్చారు. అనంతరం అసెంబ్లీ నుంచి తిరిగి నందినగర్ నివాసానికి గులాబీ బాస్ వెళ్లిపోయారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ దగ్గరికి వెళ్ళి బాగున్నారా అని సీఎం పలకరించగా.. తిరిగి బాగున్నాను అంటూ రేవంత్‌కు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. అలాగే కేసీఆర్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కలిసి కరచాలనం చేశారు. దక్షిణ తెలంగాణకు జీవనాడి అయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అవసరమైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ప్రధాన ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అధికార పక్షం అప్రమత్తమైనట్టు తెలిసింది. సాగునీటిపై షార్ట్ డిస్కషన్‌ను అనుమతించి సాధ్యమైనంత వరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరణతోనే నెట్టుకురావాలని నిర్ణయించినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలను ఎక్కువ రోజులు సాగదీయకుండా రెండు, మూడు రోజుల్లోనే ముగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, అసెంబ్లీ చరిత్రలో మొదటిసారిగా జ్యుడీషియరీ క్యాడర్ నుంచి వచ్చిన అధికారి ఆర్ తిరుపతి అసెంబ్లీ కార్యదర్శి హోదాలో శాసనసభను నడిపించబోవడం విశేషం. ఇప్పటి వరకు అసెంబ్లీ క్యాడర్ అధికారులే ఈ బాధ్యత నిర్వర్తించేవారు.

# పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

పాలమూరు సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 1 టీఎంసీకి తగ్గించారని దుయ్యబట్టారు. అంతేకాకుండా, ప్రాజెక్టు పనులను ఉద్దేశపూర్వకంగానే నెమ్మదిగా చేయాలని నాటి రాజకీయ పెద్దలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు. అసలు ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 70,000 కోట్లకు పైగా ఉంటే, బీఆర్ఎస్ హయాంలో జరిగింది కేవలం రూ. 27,000 కోట్ల పనులు మాత్రమే. ఇది 90 శాతం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా వంటి వాటిని కూడా తొమ్మిదిన్నరేళ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తమ ప్రభుత్వం 90 టీఎంసీల సామర్థ్యంతోనే పూర్తి చేసి తీరుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు తాము అధికారంలోకి వచ్చాక 11 పంపుల ఇన్‌స్టాలేషన్ పూర్తి చేశామని, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు. హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకని ప్రశ్నించారు. ఎవరి హయాంలో ఏం జరిగిందో అంతా బయటపెడతామని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తాము 90టీఎంసీలు డిమాండ్ చేశామని చెప్పుకొచ్చారు. తాము 45 టీఎంసీలు మాత్రమే అడిగామని హరీశ్‌రావు దుష్ప్రచారం చేశారని ్ర÷ర్ అయ్యారు. అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ బతుకుతోందని ఎద్దేవా చేశారు. ఒక అబద్దాన్ని పదే పదే చెబుతూ.. అదే నిజం అవుతుందనుకుంటున్నారని మండిడ్డారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఓ పేరాగ్రాఫ్‌ను అవుటాఫ్ కాంటెక్స్ట్ తీసుకొస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా తానెందుకు లేఖ రాస్తానని ప్రశ్నించారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఒక భాగాన్నే చూపిస్తున్నారని.. కృష్ణా బేసిన్‌పై అసెంబ్లీలో ప్రెజెంటేషన్‌కు తాము సిద్ధమని స్పష్టం చేశారు. మేడిగడ్డ పునర్నిర్మాణం పనులకు డెడ్‌లైన్ పెట్టామని పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ నేతల చేతకాని తనాన్ని తమపై రుద్దవద్దని హితవు పలికారు. వారు ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సాగునీటి జలాలపై డీపీఆర్‌ను కేంద్రానికి పంపడానికి ఏడేళ్ల సమయం ఎందుకు తీసుకున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. డీపీఆర్ పంపే సమయానికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి పాలమూరు, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు..అన్యాయం చేస్తున్నామంటూ బీఆర్ఎస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్

**హైదరాబాద్,డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎటూ కాకుండా పోయారని విమర్శించారు. వారు ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్ అయ్యాయని స్పష్టం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేల స్థానంలో కొత్తవారికి అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. గ్రౌండ్‌లో బీఆర్ఎస్‌కు మంచి పట్టు ఉందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 40 శాతం ఫలితాలు వచ్చాయని గుర్తుచేశారు. పాలమూరు-రంగారెడ్డి విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి రంధ్రాన్వేషణ వల్ల రాష్ట్రానికే నష్టమని కేటీఆర్ అన్నారు. అనుమతులు దృష్టిలో ఉంచుకుని తాగునీటి పేరుతో పనులు చేశామని చెప్పారు. కేసీఆర్ చిత్తశుద్ధిని కాళేశ్వరం విషయంలో చూడాలన్నారు. పార్టీని వదిలి వెళ్లిన నేతలను మళ్లీ తీసుకోవాల్సిన అవసరం లేదన్నది తన అభిప్రాయమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్‌ను కాదని భాజపాలోకి వెళ్లిన నేతల నియోజకవర్గాల్లో ఎన్ని సర్పంచ్ స్థానాలు గెలిచారో చూశాం కదా! నేతల బలం లేకున్నా మా కార్యకర్తలు సర్పంచ్‌లను గెలిపించుకున్నారు. 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని న్యాయస్థానంలో పోరాడుతున్నాం.. వారితో మాకేం సంబంధం?వారి విషయంలో సీఎం మాటలు విడ్డూరంగా ఉన్నాయి. ఫైనాన్స్ కమిషన్ నిధుల కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలు అంటున్నారు. ప్రజల్లో ప్రభుత్వ పరిస్థితి బాగోలేదు. కడియం నా గురించి ఏం మాట్లాడతారు? వాస్తవాలు దాచలేరు కదా! పోచారం ఈ వయసులో ఏం సాధించారు? గౌరవం నిలబెట్టుకోవాలి కదా అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో పలకరించడంపై కేటీఆర్ స్పందించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ పట్ల తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరికి గౌరవం ఉంది. ముఖ్యమంత్రి సభలో కేసీఆర్‌ను కలిసేంత సంస్కారం ఉంటే చాలు. ఇదే సంస్కారం బయట మాటల్లో ఉంటే బాగుంటుంది. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకుల వాతావరణం ఉంటే మంచిదేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# కమ్యూనిస్టులను లేకుండా చేసే కుట్ర

## - కేంద్రం తీరుపై మండిపడ్డ కూనంనేని



**హైదరాబాద్,డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయిస్టులను సైతం డెడ్‌లైన్ పెట్టి మరీ చంపుతున్నారని సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ప్రకృతి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడం దుర్మార్గంమైన చర్యని, కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రజల కోసమా అదానీ, అంబానీలాంటి కుబేరుల కోసమా తేల్చాలని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆపరేషన్ల పేరుతో సాగిస్తున్న నిర్బంధాలపై ప్రజా తిరుగుబాటు ఉద్యమాలు తప్పవన్నారు. మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. అడవుల్లో నిక్షిప్తమైన అపార ఖనిజ సంపదను కాజేసేందుకు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని చెబుతున్నప్పటికీ ఈ మారణ హోమానికి తెగబడటం పైచాచికమని, మావోయిస్టుల హత్యలపై న్యాయ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

(మొదటి పేజీ తరువాయి)

(17240) ఎక్స్‌రైళ్లు 3-4 గంటలు ఆలస్యమయ్యాయి. విశాఖకు రావాల్సిన గోదావరి, తిరుపతి-హావ్‌డా కూడా ఆలస్యంగా నడుస్తున్నాయి. ఎలమంచిలిలో ఆగే రైళ్లను అధికారులు విశాఖలో నియంత్రించి పంపుతున్నారు. ఎలమంచిలిలో స్టాప్ లేని వాటిని యథావిధిగా పంపిస్తున్నారు. వందేభారత్, జన్మభూమి సూపర్‌ఫాస్ట్ రైళ్లు విశాఖ నుంచి యథావిధిగా బయల్దేరాయి. పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తుండటంతో అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సింహాద్రి, జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ల కోసం పెద్ద ఎత్తున నిరీక్షిస్తున్నారు. ఎలమంచిలిలో జనరల్ టికెట్లను రైల్వే అధికారులు నిలిపివేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రయాణికులకు సూచించారు. రైలు ప్రమాదం నేపథ్యంలో పలు స్టేషన్లలో హెల్ప్‌లైన్ నంబర్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు. రైళ్ల సమాచారానికి సంబంధించిన వివరాలను కాల్ చేసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

# కొండగట్టుకు రానున్న పవన్ కళ్యాణ్

**జగిత్యాల,డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టును సందర్శించనున్నారు. జనవరి మూడో తేదీన డిప్యూటీ సీఎం కొండగట్టుకు రానున్నారు. ఈ సందర్భంగా ఆయన కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. తన పర్యటనలో భాగంగా కొండగట్టులో ఆలయ అభివృద్ధికి సంబంధించి కీలక కార్యక్రమాలను ఆయన చేపట్టనున్నారు. టీటీడీ నిధులతో సుమారు రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు ఆలయ మౌలిక వసతులు, భక్తుల సౌకర్యాలను మరింత మెరుగుపరచే దిశగా ఉండనున్నాయి. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక అనుబంధం ఉంది. గతంలో ఏపీ రాజకీయాలకు సంబంధించి ఎన్డీఏ కూటమి పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నట్లు పవన్ కళ్యాణ్ ఇదే ఆలయం నుంచి ప్రకటన చేశారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ కొండగట్టు అంజన్న ఆలయానికి వస్తుండటంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే.కొండగట్టుకు వచ్చి అంజన్న స్వామిని దర్శించుకోవడం పవన్ కళ్యాణ్ విశేషంగా భావిస్తున్నారు. ఈ పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మికంగా కూడా ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. పవన్ కళ్యాణ్ రాకతో కొండగట్టు ప్రాంతంలో భక్తులు, ఆయన అభిమానుల భారీగా తరలి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

(మొదటి పేజీ తరువాయి)

పతకాలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వీరికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు. తన ఎక్స్ ఖాతా వేదికగా వీరిద్దరికి వేర్వేరుగా ఆయన అభినందనలు తెలిపారు. ఎఫ్ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలుచుకున్న కోనేరు హంపికి అభినందనలు చెప్పారు. ఒక ఫలితంతో ఛాంపియన్‌లను నిర్వచించరని.. అత్యున్నత స్థాయిలో మళ్లీ మళ్లీ పోటీ పడే ధైర్యం ద్వారా నిర్వచించవచ్చునని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై కాంస్య పతకం సాధించడం ద్వారా నిజమైన ప్రతిభ ప్రతిబింబించిందన్నారు. స్థిరమైన మీ ప్రయాణం లక్షలాది మంది భారతీయులకు గర్వ కారణమే కాకుండా స్ఫూర్తిదాయకమని కోనేరు హంపీపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. ఎఫ్ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలుచుకున్న అర్జున్ ఎరిగైసికి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ప్రముఖ చెస్ ఛాంపియన్ గ్రాండ్ మాస్టర్ విశ్వనాథ్ ఆనంద్ తర్వాత ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయ పురుష ఆటగాడు అర్జున్ ఎరిగైసి అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ పుత్రుడైన అర్జున్ భారతదేశ విశిష్ట చెస్ వారసత్వానికి మరో గర్వకారణమైన అధ్యాయనానికి శ్రీకారం చుట్టారంటూ అర్జున్‌ను సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

# యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రవీంద్ర భారతిలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి... రాష్ట్ర టూరిజం, కల్చరర్,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను ప్రకటించి,అవార్డులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి 3లక్షలు,రెండో బహుమతి 2లక్షలు,మూడో బహుమతి 1లక్ష.. షార్ట్ ఫిల్మ్,బతుకమ్మ వీడియో విభాగాలకు వేరు వేరుగా నగదు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ మీరంతా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక చైతన్యవంతమైన వారధిలా నిలిచారు. పల్లెల్లో ఉన్న అపారమైన ప్రతిభను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి పరిచయం చేయడం సినిమాటోగ్రఫీ మంత్రిగా నాకు ఎంతో గర్వకారణం. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క యంగ్ ఫిల్మ్ మేకర్ కు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. గెలుపొందిన విజేతలకు నా ప్రత్యేక శుభాకాంక్షలు. మీ ప్రయాణం ఇక్కడితో ఆగిపోకూడదు.. తెలంగాణ భవిష్యత్తును మీ కళాత్మక దృష్టితో మరింత గొప్పగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నానని మంత్రి పేర్కొన్నారు. తాను గతంలో దిల్ రాజు నిర్మించిన బలగం సినిమా చూసాను.. ఇటీవల వచ్చిన 'దండోరా' సినిమా చూసాను..సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చేలా,హృదయానికి దగ్గరయ్యే విధంగా ఉన్నాయి అని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో సినిమాలు తీసుకోవడానికి లోకేషన్స్ పరంగా కూడా టూరిజం డెవలప్మెంట్ చేస్తున్నామని, దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీశైలం మల్లన్న దర్శనానికి ఘాట్ రోడ్డు,అటవీ మార్గాన వెళ్లే బాధలు తప్పించేందుకు 8వేల కోట్లతో మన్ననూర్ - శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నాం. ఇది సినిమా, షార్ట్ ఫిలిమ్స్ కు మంచి లొకేషన్ అవుతుంది' అని అన్నారు. కార్యక్రమంలో ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, :ఎఫ్‌డిసి చైర్మన్ సీహెచ్.ప్రియాంక, దర్శకులు హరీష్ శంకర్,తనికెళ్ళ భరణి,దశరథ్,రాహుల్ సిప్లిగంజ్,అశోక్ కుమార్,శ్రీలక్ష్మి,పీ.జీ. విందా,మంగ్లీ,సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ తోపాటు పెద్ద సంఖ్యలో యువ దర్శకులు, కళాకారులు, సినీ ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రాణాంతకంగా చైనా మాంజా

(మొదటి పేజీ తరువాయి)

కారణంతో దాని వాడకంపై ప్రభుత్వం నిషేధం విధించింది. అయినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం, నిఘా లేకపోవడం వల్ల దానిని అందరూ యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. చాలా తక్కువ ధరకే దొరుకుతుండడంతో అందరూ పతంగులు ఎగరేయడానికి చైనా మాంజానే వినియోగిస్తున్నారు. అయితే ఇది చాలా మంది ప్రాణాలు తీస్తోంది. ఇప్పటికే హైదరాబాద్‌లో ఒక వ్యక్తి చైనా మాంజా వల్ల గొంతు కోసుకుపోవడంతో ప్రాణాలు కోల్పోయాడు . తాజాగా మరో వ్యక్తి చైనా మాంజా వల్ల తీవ్ర గాయాలపాలయ్యాడు. హైదరాబాద్ పాతబస్తీ నవాబ్ సాబ్ కుంటకు చెందిన జమీల్ అనే యువకుడు చార్మినార్ వైపు బైక్ వెళుతున్నాడు. శంషీర్ గంజ్ ప్రాంతంలో చైనా మాంజా అతడి గొంతుకు తగిలి కోసుకు పోయింది. దీంతో అతడు తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు వెంటనే అతడిని హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.

# తిరుమలలో భారీగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎంట్రీ పాయింట్స్ వద్ద క్షేత్రస్థాయిలో సదుపాయాలను వారు పరిశీలించారు. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి డిసెంబర్ 30, 31, జనవరి 1 తేదీల్లో 1.89 లక్షల టోకెన్లను ఈ-డిప్ ద్వారా తితిదే కేటాయించింది. టోకెన్లు ఉన్న భక్తులకే ఆ మూడు రోజుల్లో దర్శనం కల్పించనున్నారు. ఎంట్రీ పాయింట్స్ వద్ద టోకెన్ స్కానింగ్ ప్రక్రియను ఛైర్మన్‌కు అధికారులు వివరించారు.


# చిన్ని మనసులో ఎన్ని పథకాలో తలక్కున మెరుస్తున్న కళాకారులు



**గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించుకున్నారు**

**ఓరియంట్ సిమెంట్ దేవాపూర్‌లో ఇది మొదటి ఘట్టం.**

**ఓరియంట్ జ్ఞాన మందిరానికి విశిష్ట పురస్కారం**





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** పాఠశాలలో విద్యను అభ్యసించే చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో కలలు కంటూ ఉంటారు. అందరికీ గిన్నిస్ బుక్ అవార్డు రావాలంటే ఎంతో కష్టపడాలి కష్టపడినా కూడా రాలేని వారెందరో ఉంటారు .పిల్లలపై ఆధారపడి వారి మనసులో ఉన్న నైపుణ్యాన్ని వెలిగించినప్పుడే ప్రపంచ చరిత్రలో వారికి ఒక స్థానం కలుగుతుంది అందులోన ఓరియంట్ సిమెంట్ దేవాపూర్ చిన్నారులకు కలిసొచ్చిన 2025 సంవత్సరం. తల్లిదండ్రులు అనుకోలేదు ఏనాడు కూడా ఈ చిన్నారులతో వీరికి ఇంత పేరు వస్తుందని వీరు వెనక ఓరియంట్ విజ్ఞాన్ మందిరం ప్రోత్సాహం, ఓరియంట్ అధికారుల 40 సంవత్సరాల కృషి ఫలించిన వేళ. ప్రపంచ వేదికపై మరిచిన పాఠశాల గిన్నిస్ రికార్డులు చోటు సంపాదించుకున్న చిన్నారులు దేవాపూర్ గ్రామానికి చెందిన డి ఏ వి ఓరియంట్ పాఠశాల చిన్నారులు కలవేని సంస్కృతి మహంతి విష్ణుప్రియలు కళా ప్రతిభతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు స్థానం సంపాదించిన పాఠశాలకే కాకుండా విశేష గౌరవాన్ని తెచ్చి పెట్టారు .భారత్ ఆర్ట్స్ అకాడమీ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 27న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా నిర్వహించిన కూచిపూడి కళావైభవం రెండు మహోత్సవంలో దేశం నలుమూలల నుండి వచ్చిన 5700 మంది కూచిపూడి కళాకారులుఒకే వేదికపై సమన్వయంతో ప్రదర్శన ఇచ్చి గిన్నిస్. బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సృష్టించారు .చరిత్ర ఆత్మగా కార్యక్రమంలో విష్ణుప్రియలు పాల్గొని తమ ప్రభుత్వం ప్రపంచ రికార్డులు తమ పేర్లను సువర్ణ అక్షరాలతో లిఖించుకున్నారు. ఈ ఘన విజయం సాధించిన చిన్నారులను డిఏవి ఓరియంట్ విజ్ఞాన్ మందిరం పాఠశాల ప్రధాన ఆచార్యులు సిహెచ్ కిరణ్ కుమార్ యాజమాన్యం ఉపాధ్యాయ బృందం అలాగే పలువురు ప్రముఖులు హృదయపూర్వకంగా అభినందించారు. వారి భవిష్యత్తు మరింత ఉన్నతంగా గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలవేన సంస్కృతి తల్లిదండ్రుల కల నెరవేరిన వేళ లలితా శ్రావణ్ కుమార్, మహంతి విష్ణు ప్రియ తల్లిదండ్రులు మహంతి హైమావతి రామ వీరభద్రరావు వారు మాట్లాడుతూ పిల్లల చదువుతోపాటు కలలు క్రీడల్లో నైపుణ్యం సాధించినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వం వికాసం సాధ్యమవుతుందని అందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకం అత్యంత కీలకం అని పేర్కొన్నారు .ప్రస్తుతం కలబోయిని సంస్కృతి మందమర్రిలోని శ్రీ సాయి నాట్య కళా నికేతన్ ప్రముఖ నాట్య గురువు వద్ద శిక్షణ పొందుతుండగా మహంతి విష్ణు ప్రియా కామ్రేకర్ రవి వద్ద నర్తన రేఖ నా క్షేత్రం హైవే తాండూర్ బెల్లంపల్లి కేంద్రంగా ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ విధానాలతో కూచిపూడి నాట్య శిక్షణ పొందుతోంది శాస్త్రీయ శిక్షణ పొందుతూ తమ మరింత శిఖరాల వైపు తీసుకువెళ్తున్నారు . ఈ విజయం దేవపూర్ గ్రామానికి గర్వకారణంగా నిలిచినదేకాక భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలబడిన ఉన్నదాన్ని అన్నారు.

# సోమరం గ్రామంలో పొంచి ఉన్న ప్రమాదం?

- ప్రధాన రహదారి అంబేద్కర్ విగ్రహానికి ఎదురుగా ఏర్పడిన భారీ గుంత
- భయం గుప్పెట్లో ద్విచక్ర వాహనదారులు
- సర్పంచి చొరవ తీసుకొని గుంతను సరిచేయాలని కోరుతున్న గ్రామస్తులు







**తొర్రూరు ప్రతినిధి , డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):**గతంలో ఈ రహదారిపై స్పందించే అధికారులు లేకపోవడంతో భయం గుప్పెట్లో వాహనాలను నడిపామని కొందరు ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు?.ఇప్పుడు ప్రజలతో ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ కొమురవెల్లి లింగమూర్తి స్పందించి రహదారిలో ఏర్పడిన గుంతను సవరించే ఏర్పాటు చేయాలని వాహనదారులతోపాటు గ్రామస్తులు కూడా పేర్కొంటున్నారు?. ఈ మూలమలుపు పై ఉన్న గుంతను తెలుసుకోలేక ద్విచక్ర వాహనదారులు కొందరు కిందపడి ప్రమాదాలకు గురైన వారు కూడా ఉన్నారని అన్నారు. నూతనంగా గ్రామంలో ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ లింగమూర్తి కొంత బీటును పోసి రోడ్డును సరి చేసే విధంగా చూడాలని లేదా డోజర్ తో ఎత్తు వంపులు ఉన్న రహదారిని సరి చేసే విధంగా చూసి వాహనదారుల ప్రమాదాన్ని కాపాడిన వారు అవుతారని ప్రతి ఒక్కరికి మేలు చేసే విధంగా చూడాలని కోరుతున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని తొర్రూర్ నుండి నర్సంపేట వెళ్లే రహదారిలో గల సోమారం గ్రామంలో కొండాపూర్ వైపు చౌరస్తా అంబేద్కర్ విగ్రహానికి ఎదురుగా ఈ ప్రమాదం పొంచి ఉందని అది మూలమలుపు కావడంతో ఆ గుంత ఎవరికి ఏర్పడలేకపోతుందని ఈ రహదారి పైన భారీ వాహనాలతోపాటు ఆర్టీసీ బస్సులు ,ఆటోలు ,అన్నారం షరీఫ్ కు వెళ్లే భక్తులు, ద్విచక్ర వాహనదారులు అనేకమంది గుంతను తెలుసుకోలేక ఇబ్బందుల పడుతున్నారని ఈ విషయంపై నూతన గ్రామ సర్పంచ్ స్పందించి ప్రయాణికులకు ప్రమాదం జరగకుండా చూడాలని వేడుకుంటున్నారు.

# ఎన్నికల సమయంలోనే పార్టీలు

**మిగతా సమయంలో గ్రామ ప్రజలంతా ఒక్కటే**

**గ్రామ సర్పంచి విసంపల్లి కవిత బాలకృష్ణ వెల్లడి**

**గుర్తురు గ్రామంలో ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవం.**

**అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు.**

**పతాకావిష్కరణ చేసిన గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు ఏర్పుల సాగర్,పిట్టల చింటూ**







**తొర్రూరు ప్రతినిధి , డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** వీరి విజయం చరిత్రలోనే మొదటి ఘట్టం. అనుకున్న పని అసాధ్యం కాదు అని దాన్ని సుసాధ్యం చేసిన ఘనత వీరికే దక్కింది అని గ్రామస్తులు పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండల కేంద్రంలోని గుర్తుర్ గ్రామపంచాయతీలో ఒకే కుటుంబంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చరిత్ర పుటల్లో అధ్యాయంగా మిగులుతుంది.. 15 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ లో అప్పటి సర్పంచి, ఇప్పుడు మాజీ సర్పంచ్ విసం పల్లి బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ పతాకాన్ని ఎగరవేశారు. ఇప్పుడు ఆదివారం రోజున అదే కుటుంబంలో నుండి మాజీ సర్పంచ్ బాలకృష్ణ సతీమణి కవిత బాలకృష్ణ 141వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పాతకావిష్కరణ చేయడం విశేషం. ఇలాంటి ఘనత అరుదుగా ఎవరికి దక్కదు. కాంగ్రెస్ పార్టీ నుండి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన కవితా బాలకృష్ణ జై కాంగ్రెస్ అంటూ మారు మోగిన నినాదాలతో విజయాన్ని సాధించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి మన్ననలు పొందామని అన్నారు. మాజీ సర్పంచ్ బాలకృష్ణ ప్రసంగిస్తూ ఇది కాంగ్రెస్ పార్టీ విజయమే అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలోనే పార్టీలు వేరని గెలుపు ఓటములు ఎవరికైనా సహజమే అన్నారు. ఓడిపోయిన వారు కూడా మనసులో బాధలను పెట్టుకోకుండా గ్రామా అభివృద్ధి కావాలంటే ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండి పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు ఏర్పుల సాగర్ మరియు పిట్టల చింటూ చేత పతాకావిష్కరణ చేయించారు ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచులు ,మాజీ వార్డు నెంబర్లు ,మాజీ కమిటీ మెంబర్లు తోపాటు సర్పంచి ఎన్నికల్లో గెలుపొందిన వార్డు మెంబర్లు మరియు గ్రామస్తులు అందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. జై కాంగ్రెస్ అనే నినాదాలతో గ్రామం మొత్తం మోగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనారోగ్య కారణంగా హాజరు కాలేనందుకు కొందరు నిరాశకు గురయ్యారు. కలిసికట్టుగా ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడాలని మాజీ సర్పంచ్ బాలకృష్ణ విన్నవించారు. కవితా బాలకృష్ణ సర్పంచ్ గా గెలిపించినందుకు గ్రామంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో వికీపీడియా వర్క్ షాప్





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్)** :తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, డిసెంబర్ 29, 30 తేదీల్లో రెండు రోజులపాటు వికీపీడియా మీద అద్భుతమైన వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. సోమవారం ముఖ్యఅతిథిగా పి. భార్గవరామ్ ని ఆహ్వానించారు. ఇతను తెలుగు వికీపీడియా యూజర్ నేమ్ గా ప్రసిద్ధి. భార్గవ్ రామ్ కళాశాలలో ఎన్జీవోల సహకారంతో వికీపీడియా వర్క్ షాప్ ని నిర్వహించి మన సంస్కృతి, సాంప్రదాయాల మీద చక్కని అవగాహనను విద్యార్థులకు కల్పించారు. లిపిలేని భాషలకు అనగా కోయ, లంబాడీ, గోండు భాషల యొక్క సంస్కృతిని వెలికి తీసే ప్రయత్నంలో కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సునీత పాల్గొని విద్యార్థులకు ఉపయోగపడే వికీపీడియా గురించి ఎన్నో మెలుకువలను తెలియచేసిన భార్గవ్ రామ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కంప్యూటర్ విభాగం, తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.


# ఈ డ్యాంని పట్టించుకునేవారు లేరా....?

- అడవిల మారిన డ్యాం...
- ఇరిగేషన్ అధికారులు స్పందిస్తారా...?




**ఖానాపూర్ డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ కు అయోధ్య నగర్‌కు మధ్యలో ఉన్న రిజర్వాయర్ (డ్యాం) గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కలిసి ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు, అప్పటి నర్సంపేట శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఉన్నారు. అప్పుడు నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా మంచి నీటి సమస్య ఉండకూడదని ఆలోచన చేసి కోట్లు పెట్టి అప్పటి సమయంలో రిజర్వాయర్ కట్టించారు. దాని నిండా నీరు ఉన్న ఉపయోగం లేకుండాపోయిన్ది ఇప్పుడు ఇది అడవిలగా మారింది. ప్రస్తుతం దానిని పట్టించుకునే వారెలేరు. ఇప్పుడు రిజర్వాయర్ కట్ట పై మొత్తం పిచ్చి మొక్కలు సర్కార్ తుమ్మలు దట్టంగా పెరిగి దేనికి పనికి రాకుండా కట్ట పై వెళ్లకుండా ఉంది. సంబందించిన ఇరిగేషన్ అధికారులు అసలు పట్టించుకోవడంలేదు.ప్రభుత్వం పట్టించు కుంటుందా, లేదా చూడాలి. దీనిని పట్టించుకోవాలంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు లేదా అప్పటి శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం చేస్తారని అశోక్ నగర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఏం జరుగుతుందో వేచి చూడాలి మరి...

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి



**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండిఅర్జీలను త్వరగా పరిష్కరించాలని అర్జీలను స్వీకరించిన**

**కలెక్టర్ ప్రజావాణి కి 167 అర్జీలు**

**హన్మకొండ,డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు అర్జీలను అందజేశారు. ప్రజలు అందజేసిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ అక్కడికక్కడే ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 167 అర్జీలను ప్రజలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సంబంధిత శాఖల అధికారులు పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గంగాధర మండల వార్డు మెంబర్ల ఫోరం కమిటీ ఎన్నిక



**గంగాధర డిసెంబర్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజక వర్గం గంగాధర మండలం వార్డ్ మెంబర్ల ఫోరం కమిటీ నియామకం అధ్యక్షుడు మేడి సుమన్, ఉపాధ్యక్షులు సముద్రాల రామకృష్ణ, పిట్టల మనోహర్,ముద్దం రమేష్, దూలం కృష్ణ గౌడ్, దేశెట్టి రాజు, ప్రధాన కార్యదర్శి గుంటుకు లత మహేందర్, ఇరుగు రాళ్ల మహేష్, కోశాధికారి: పిట్టల రాజేందర్, సహాయ కార్యదర్శులు దాసరి ఆంజనేయులు, కాసారపు శ్రీకాంత్, కోలుకాని శంకర్, మల్యాల అనిల్ ముఖ్య సలహాదారులు :గుండు మల్లేశం, చిలుమల్ల మహేష్, మాచర్ల లచ్చయ్య, శెట్టిపల్లి పోశెట్టి, విముజాల అశోక్, జిట్టివేని ప్రవీణ్, గౌరవ అధ్యక్షులు : వేములవాడ స్వర్ణ లక్ష్మణ చారి, గరిగంటి వెంకన్న బక్కవ్వ,చిలువేరి గంగయ్య, బెజ్జంకిరణ్, గడ్డం నరసయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.

## ఎమ్మెల్యే పెళ్లి రోజు సందర్భంగా కేక్ కట్ చేసిన సర్పంచ్



**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):**పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రామ్మోహన్ రెడ్డి పెళ్లి రోజు సందర్భంగా గుర్తూర్ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ కవితా బాలకృష్ణ కేక్ కట్ చేసి అందరికీ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు. ఉపాధ్యక్షులు. సీనియర్ నాయకులు వార్డ్ సభ్యులు యూత్ విభాగం పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వివాహ నగదు ప్రోత్సాహ పథకం

### - జిల్లా సంక్షేమ అధికారి సబిత



**మహబూబాబాద్, డిసెంబర్. 29(పి.సి. డబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సంక్షేమ శాఖ, హైదరాబాదు వారి ఆదేశాల మేరకు దివ్యాం గులు, సకలాంగుల మధ్య వివాహానికి దివ్యాంగులు, దివ్యాంగుల మధ్య వివాహానికి 1 లక్ష రూపాయల నగదు ప్రోత్సాహంగా అందజేస్తుందని జిల్లా సంక్షేమ అధికారి సబిత సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు వివాహం జరిగిన సంవత్సరం లోపు www.telangana.epass.gov.in వెబ్సైట్ నందుఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - అటవీ శాఖ అధికారులు



**చిట్యాల డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం, జడల్పేట్ గ్రామ శివారు భీష్మ నగర్ అడవిని అనుకొని ఉన్న బోట్ల రాజపోశలు యొక్క ఎద్దును పెద్దపులి దాడి చేసి చంపడం జరిగింది. అది పెద్దపులి గా అటవీ శాఖ పాదముద్రల ఆధారంగా నిర్ధారించారు. కావున స్థానిక ప్రజలు. పంటపొలాలకు వెళ్ళే రైతులు ఒంటరిగా వెళ్లకూడదు. పశు వులను అటవీ ప్రాంతం నందు తీసుకోవెళ్లకూడదు. ఉచ్చులు కానీ, కరెంట్ తీగలు కానీ పెట్టకూడదు. పెట్టినట్లయితే చట్టపైన చర్యలు తీసుకుంటారు. చీకటి పడకముందే ఇంట్లోకి చేరుకోవాలి. పశువులను తమ తమ ఇంటి ఆవరణలో కట్టుకోవలెను. పెద్దపులి సమాచారం ఏదైన తెలిసినట్లైతే అటవీ శాఖకి సమాచారం ఇవ్వగలరు. అటవీశాఖ భూపాలపల్లి జిల్లా అధికారులు తెలియజేశారు

## సహకార సంఘాలను రాజకీయాలకు బలి చేయొద్దు

**● ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఎన్నుకోవాలి ● సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీమల్ల మేఘరాజు**



**గంగాధర డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో గంగాధర తెలంగాణ రాష్ట్రంలో రైతు సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహించి పాలకవర్గాలను ఎన్నుకొని మరింత పటిష్టం చేయాలని బి ఆర్ ఎస్ నాయకుడు, సర్పంచుల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీమల్ల మేఘరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు రాజకీయ నాయకులను నామినేటెడ్ పోస్టులతో పదవులను కట్టబెట్టాలని చూడడం సరైనది కాదన్నారు. రైతు సహకార బలోపేతం సభ్యులన్ను చేయాల్సింది పోయి రాజకీయ నాయకులతో నామినేటెడ్ చేస్తే సంఘాలు కలుషితమైపోతాయన్నా రు. సంవత్సరం కాలంగా సింగిల్ విండోలకు ఎన్నికలు నిర్వహించకుండా సంఘాలకు ఎన్నికలు పెడితే ఓడిపోతామనే భయంతో నామినేట్ చేయాలని నిర్ణయించడం పట్ల విమర్శించారు. అన్ని వ్యవస్థలను రాజకీయ పార్టీల కనుసందులలో ఉంచుకోవాలని చూడడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ధ్వజమెత్తారు. సహకార సంఘాలకు ఎన్నికల ద్వారానే కమిటీలు వేయాలని అప్పుడే సంఘాలు మరింత పటిష్టంగా పనిచేస్తాయని శ్రీమల్ల మేఘరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గ సమావేశం



**గంగాధర డిసెంబర్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల ఉప సర్పంచ్ ల ఫోరం మొదటి నూతన కార్యవర్గ సమావేశం ఈరోజు ఫోరం అధ్యక్షులు గుండారపు మహేష్ ఆధ్వర్యంలో కొండగట్టులో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేసి రాబోవు రోజులలో గ్రామీణ ప్రాంతాలలో ఉప సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధిలో పాలుపంచుకోవాలని. గ్రామాల అభివృద్ధిలో ఉప సర్పంచులు అందరం కలిసి పనిచేస్తామని సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శిలు తుమ్ రాజ్ కుమార్,గాలిపెల్లి శ్రీనివాస్,గుంటుకు ఆంజనేయులు,అన్నలా దాస్ తిరుపతి ఉపాధ్యక్షులు ఆసిఫ్,జక్కుల అనుష, రసూరీ సంజీవ్,నేరెళ్ల ఐలయ్య,గౌరవ అధ్యక్షులు వేల్పుల లచ్చవ్వ, రామ్ రెడ్డి ,కార్యదర్శులుమెట్ట లత,పిట్టల కమలాకర్, నేరెళ్ళ సుస్మిత, పండుగ గగన్ కుమార్, బట్టు చంద్రశేఖర్ మరియు వివిధ గ్రామాల ఉప సర్పంచ్లు పాల్గొన్నారు.

## హుసేనీపురలో కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం: ప్రజా సేవకు అంకితమవుతా: షబానా మహమ్మద్



**కరీంనగర్,డిసెంబర్29(పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ నగరంలోని 33వ డివిజన్ హుసేనీపురలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని సుడా (రాఖణూ) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్ కాంటెస్ట్ అభ్యర్థి షబానా మహమ్మద్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, స్థానిక ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అంజన్ కుమార్, రహమత్ హుస్సేన్, మహమ్మద్ హనీఫ్, తాజుద్దీన్, మోహన్, సిరాజ్, కవిత, నదీమ్, మాసూమ్ ఖాన్ మరియు డివిజన్ పెద్దలు పాల్గొని కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా షబానా మహమ్మద్ మాట్లాడుతూ, 33వ డివిజన్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన లక్ష్యమని ప్రకటించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, ప్రభుత్వ సహకారంతో డివిజన్‌లోని అన్ని పెండింగ్ పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా తాను గెలిచిన తర్వాత అర్హులైన వారందరికీ ఒంటరి మహిళా పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు అందేలా చూస్తానని, శానిటేషన్ సమస్యలను పరిష్కరించి, సిసి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. "నా ప్రజలే నా బలగం.. వారి ఆశీస్సులే నాకు బలం" అని పేర్కొంటూ, రాబోయే ఎన్నికల్లో 33వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. డివిజన్ అభివృద్ధి కోసం ఒక సేవకురాలిగా, ప్రజా నాయకురాలిగా ఎల్లప్పుడూ మీ మధ్యే ఉంటానని ఆమె ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు.

## గోపాల్‌పూర్ రోడ్డులో ఆక్రమణల తొలగింపు




**హన్మకొండ,డిసెంబర్29(పీసీడబ్ల్యూ న్యూస్):** గోపాల్‌పూర్ క్రాస్ రోడ్ నుంచి గోపాలపురం వెళ్లే మార్గంలో ట్రాఫిక్ అడ్డంకులను తొలగించేందుకు హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి ఆధ్వర్యంలో రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన సైన్ బోర్డులు, అక్రమ షెడ్డులను సిబ్బంది తొలగించారు. ఈ మార్గంలో వాహనాల రద్దీ విపరీతంగా పెరగడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని గుర్తించిన పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారు.

## రాగంపేటలో పెద్ద సంఖ్యలో మోడీ మన్ కీ బాత్ వీక్షించిన ప్రజలు



**గంగాధర డిసెంబర్ 29 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజక వర్గంచొప్పదండి మండలం రాగం పేట గ్రామంలో ప్రతి నెల చివరి ఆదివారం వచ్చే మోడీ గారి మన్ కీ బాత్ రికార్డెడ్ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో ప్రజలు బిజెపి నాయకులతో కలసి ఆదివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత వీక్షించారు. ఈ సందర్భంగా బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఒకవైపు ఉపాధి హామీ పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచితే కాంగ్రెస్ నాయకులు మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ ఎత్తివేస్తుందని ప్రచారం చేయడం హాస్యాస్పదమని అన్నారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్లాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ శ్రీ భత్తుల లక్ష్మీనారాయణ బిజెపి మండల, పట్టణ అధ్యక్షులు మొగిలి మహేష్ , చిల్లా శ్రవణ్ కుమార్, అర్నకొండ తాజా మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య ,బైరగొని కిట్టు గౌడ్, మొగిలి సారయ్య, తాటికొండ కుమార్ , మేకల కనకయ్య, వార్డు సభ్యులు శిరవేణి మల్లేశం శిరవేణి సంపత్ శిరవేణి సంతోష్, గుండె వెంకటేష్ గసిగంటి రవి, గడ్డం రమేష్, శ్రీపాద రవీందర్, రాపల్లి శ్రీనివాస్, దయాల శేఖర్, వెంకటరమణ, మొగిలి మహేష్ , పొలవేణి సంతోష్, తమన వేణి శ్రీనివాస్, ఏలిగేటి సదయ్య, దుష్యంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టి.పి.సి.సి. లీగల్ సెల్ కన్వీనర్‌గా కూడలి శ్రీధర్ నియామకం...



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) లీగల్ సెల్ (ఆర్టీఐ & హ్యూమన్ రైట్స్) రాష్ట్ర కన్వీనర్‌గా కరీంనగర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది కూడలి శ్రీధర్ నియమితులయ్యారు. ఈ మేరకు టి.పి.సి.సి. లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లో శ్రీధర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కూడలి శ్రీధర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టి.పి.సి.సి. అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి మరియు కాంగ్రెస్ శ్రేణులకు న్యాయపరమైన సలహాలు, సహకారం అందించడంలో నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. శ్రీధర్ నియామకం పట్ల కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, న్యాయవాద మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## తెలంగాణ జర్నలిస్టు జేఏసీ రాష్ట్ర కో కోఆర్డినేటర్‌గా కీర్తి సంతోష్ రాజ్ నియామకం




**హైదరాబాద్ డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ జర్నలిస్టు జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్లుగా రాష్ట్ర వ్యాప్తంగా 33 మందిని నియమించింది. హైదరాబాద్ ప్రాంతం నుంచి కీర్తి సంతోష్ రాజ్ ను నియమిస్తున్నట్లు తెలంగాణ జర్నలిస్టు జేఏసీ ప్రకటించింది. ఈ సందర్భంగా కీర్తి సంతోష్ రాజ్ మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిదని వార్తలు రాయాలంటే అధికారులకు, రాజకీయ నాయకులకు జేజేలు కొట్టి రాస్తే వార్త ఆనంద పడతారని, వాళ్లు చేసే అన్యాయాలు అక్రమాలపై ప్రశ్నిస్తే నోటికొచ్చినట్టు మాట్లాడతారని తప్పుడు కేసులు పెడతారని అలాంటి పత్రిక రంగంలో పనిచేస్తున్న పాత్రికేయ మిత్రుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రశ్నించే గొంతుకగా పాత్రికేయుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా నిలబడతానని, పాత్రికేయ కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యం, ఉచిత విద్యను అందించాలని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో పత్రికా విలేకరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ ని ప్రవేశపెట్టాలని, జర్నలిస్టులపై జరిగే దాడులకు ప్రత్యేక చట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో తీసుకురావాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైల్లో ఉచిత ప్రయాణాన్ని కొనసాగించే విధంగా ప్రోత్సహించాలని, టోల్ టాక్స్ ల వద్ద జర్నలిస్టులకు మినహాయింపు ఇవ్వాలని, టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన జీవోను అమలు చేయాలని అక్రిడేషన్ విషయంలో ప్రభుత్వం జర్నలిస్టు యూనియన్ నాయకుల సూచనలు తీసుకోవాలని ఎవరో కొంతమంది చెప్పినంత మాత్రాన జర్నలిస్టులకు అన్యాయం చేయొద్దని, వార్తా సేకరణలో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం తప్పని సరిగా అక్రిడేషన్ కార్డును ఇవ్వాలని, అక్రిడేషన్ లో కోత విధించొద్దని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి పార్టీ కార్యకర్తల కంటే జర్నలిస్టులే తీసుకువెళ్తారని అలాంటి జర్నలిస్టులను ప్రభుత్వాలు కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూడాలని ఈ సందర్భంగా కీర్తి సంతోష్ రాజ్ అన్నారు.

# 5 జిల్లాల్లో ఫెర్టిలైజర్ యాప్ ప్రయోగం విజయవంతం

**● రాష్ట్రంలో సరిపడా యూరియా నిల్వలు. ● ఈ సీజన్‌లో ఇప్పటికే కేంద్రం నుండి 5.44 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా. ● గత సీజన్ కంటే 92 వేల మెట్రిక్ టన్నులు అధికంగా యూరియా అమ్మకాలు. ● కేవలం 9 రోజుల్లో 2,01,789 బస్తాల యూరియా యాప్ ద్వారా రైతుల కొనుగోలు. ● - జిల్లా కలెక్టర్లతో మంత్రి, చీఫ్ సెక్రటరీ మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ వీడియో కానారేన్స్. ● యూరియా సరఫరాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రానీయద్దు.**

**మహబూబాబాద్, డిసెంబర29:(పి.సి.డబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర రైతులకు రబీ సీజన్ కోసం అవసరమైనంత యూరియా నిల్వ రాష్ట్ర ప్రభుత్వ వద్ద పూర్తిగా అందుబాటులో ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఫెర్టిలైజర్ (యూరియా) యాప్, యూరియా పంపిణీలపై చీఫ్ సెక్రటరీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వీడియో కానారేన్స్ కలిసి మంత్రిగారు జిల్లా కలెక్టర్లతో వీడియో కానారేన్స్ నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కానారేన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్ సంబంధిత అధికారులతో పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ ఈ రబీకి కేంద్ర ప్రభుత్వం మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా, అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు రావాల్సిన 5.60 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 5.70 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరుకున్నాయని వివరించారు.గత సంవత్సరం ఇదే సమయానికి 2.81 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరగగా, ఈ సీజన్‌లో రోజుకు సగటుగా 8,692 మెట్రిక్ టన్నుల చొప్పున మొత్తం 3.72 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రైతులు కొనుగోలు చేశారని, ఇది గత సీజన్ కంటే 92 వేల మెట్రిక్ టన్నులు అధికం అని మంత్రిగారు పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వగా ఉన్నట్లు తెలిపారు.వ్యవసాయశాఖ ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ (యూరియా) యాప్ ను ఆదిలాబాద్, మహబూబ్ నగర్, జనగామ, నల్లగొండ, పెద్దపల్లి జిల్లాల్లో డిసెంబర్ 20 నుండి అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఈ ఐదు జిల్లాల్లో 82,059 మంది రైతులు యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసి 2,01,789 యూరియా బస్తాలు కొనుగోలు చేశారు. యాప్ ప్రారంభించిన కేవలం 9 రోజుల్లోనే ఈ జిల్లాల్లో రోజుకు 22,000కు పైగా బస్తాలు పంపిణీ అయ్యాయని తెలిపారు.ఈ సందరరేగా యూరియా యాప్ అమలులో ఉన్న జిల్లాల కలెక్టర్లతో మంత్రి మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అప్పుడప్పుడు కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరిస్తున్నారని, రైతులు కూడా యూరియా యాప్ పట్ల సంత ృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. యాప్ అనేది కేవలం రైతుల సౌకర్యార్థం తెచ్చినది మాత్రమే, దీని ద్వారా యూరియా అమ్మకాలు పారదర్శకంగా జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. ఇప్పటికే కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు పత్తి అమ్మకాలు సులభంగా చేసుకోగలుగుతున్నారని, అదే దిశలో ఈ యాప్ ని తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. యాప్ అమలులో ఉన్న జిల్లాలు కాని, అమలులో లేని జిల్లాలలో కాని యూరియా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా





చూడాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల వారీగా యూరియా స్టాక్, డిమాండ్, పంపిణీపై జిల్లా కలెక్టర్లు నిశితంగా పర్యవేక్షించాలని, అవసరమైతే అదనపు సేల్స్ పాయింట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. యూరియా పంపిణీపై మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ బ ృందాలను నియమించాల్సిందిగా సూచించారు. యూరియా పంపిణీలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని, పర్యవేక్షణలో ఎటువంటి అలసత్వం ఉండకూడదన్నారు.రాష్ట్రంలో యూరియా లభ్యతపై రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్ర ప్రభుత్వం దగ్గర రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని మంత్రి స్పష్టం చేశారు. అదేవిధంగా రైతుల సౌకర్యార్థం వ్యవసాయ కమిషనరేట్ లో టోల్ ఫ్రీ నెం. 18005995779 ఏర్పాటు చేయడమైనదని తెలియజేశారు. అనంతరం చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలు ఉదయాన్నే తెరిచేలా చర్యలు తీసుకోవాలని, స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు తెప్పించుకొని, సాయంత్రం జిల్లా అధికారులతో సమీక్ష చేయాలని, రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే స్పెషల్ చీఫ్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్ గారు మాట్లాడుతూ.. ప్రతి PACS సెంటర్లలో మూడు నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేయాలని, రైతుల సౌకర్యం కోసం శామియానా, త్రాగునీరు లాంటి సదుపాయాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. సమావేశం అనంతరం ప్రత్యేక అధికారులు సంబంధిత వ్యవసాయ శాఖ విభాగాల అధికారులతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు ప్రభుత్వ సూచించిన ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని యాప్ పై అవగాహన కల్పించాలని కేంద్రాలలో షామియానాలు, త్రాగునీరు చేర్స్ అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఇలాంటి జాప్యం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తగు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ విజయ్ కుమార్, డి.ఎస్.పి తిరుపతి రావు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.ఏ.ఓ విజయనిర్మల, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్‌లో 'క్యాప్రి గ్లోబల్ గోల్డ్ లోన్స్' నూతన బ్రాంచ్ ప్రారంభం: తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై రుణాలు

**హుజూరాబాద్,డిసెంబర్29(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ పట్టణ కేంద్రంలో ప్రముఖ ఆర్థిక సంస్థ 'క్యాప్రి గ్లోబల్ గోల్డ్ లోన్స్ ప్రైవేట్ లిమిటెడ్' తన నూతన బ్రాంచ్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గందె రాధిక రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. బ్రాంచ్ మేనేజర్ మొలుగూరి సుమన్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవంలో వేద పండితులు తిరుమలాచార్యులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మేనేజర్ సుమన్ సంస్థ కార్యకలాపాలను అధికారికంగా అందుబాటులోకి తెస్తూ నూతన ఖాతాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా గందె రాధిక మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు మరియు పరిసర ప్రాంతాల వారికి అత్యవసర ఆర్థిక అవసరాల కోసం ఈ సంస్థ అందుబాటులోకి



రావడం సంతోషకరమన్నారు. వినియోగదారులు తమ బంగారు ఆభరణాలపై సురక్షితంగా, తక్కువ వడ్డీకే రుణాలు పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ సుమన్ సంస్థ సేవల గురించి వివరిస్తూ, వినియోగదారులకు అతి తక్కువ వడ్డీ రేట్లతో పాటు, బంగారు ఆభరణాల విలువపై 95 శాతానికి పైగా గరిష్ట రుణాన్ని అందజేస్తామని వెల్లడించారు. ఎటువంటి దాపరికం లేని పారదర్శకమైన లావాదేవీలు, తక్కువ కాగితపు పనితో నిమిషాల వ్యవధిలోనే రుణాలు మంజూరు చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ అజయ్, రిలేషన్ షిప్ మేనేజర్ పవన్ కళ్యాణ్, ఏరియా మేనేజర్ షేక్ సల్మాన్, క్యాప్రి గ్లోబల్ సిబ్బంది, ఇతర అధికారులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలిరండి

**● సిపిఐ నగర కార్యదర్శి జానిమియా**






**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరగనున్న బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని సిపిఐ నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా విజ్ఞప్తి చేశారు. బహిరంగ సభ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక జెడ్పి సెంటర్ పాటు పలు కూడళ్లలో ప్రచారం నిర్వహించారు. ప్రజలకు కరపత్రాలను పంచుతూ బహిరంగ సభ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా జానిమియా మాట్లాడుతూ.. వందేళ్ల సుదీర్ఘ కాలంలో సిపిఐ ప్రజల పక్షాన అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిందన్నారు. నాటి పోరాటాలను మననం చేసుకుని భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు జనవరి 18న చారిత్రిక సభను నిర్వహిస్తున్నట్లు జానిమియా తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా బహిరంగసభ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏఐటియుసి నాయకులు గాదె లక్ష్మి నారాయణ, ఎస్ కె సైదా, జ్వాలా నర్సింహారావు, కె. సతీష్రెడ్డి, ఈ.వెంకటేశ్వర్లు, శ్రీను, గోపి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి వల్ల పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుంది

**● హెల్ప్ డెస్క్ ద్వారా ఎంతో మందికి సహాయం అందిస్తున్నాం.**

**● సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్,డిసెంబర్29(పీసీడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంగా మారిందని అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన వారిని ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో సోమవారం చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ప్రజల సమస్యలకు పరిష్కార వేదిక అయ్యిందని గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతో మందిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని ఇప్పటికి దాదాపు ఐదు వందలకు పైగా కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో లేదా సుడా కార్యాలయంలో బాధితులు సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు.చెక్కులు పొందిన వారు పాకాల జ్యోతి,వరాల స్వామి,మహమ్మద్ యాకుబ్, జేరిపోతుల నర్సింగం,లింగంపల్లి పుణ్యవతి,మహమ్మద్ షెఫీ,చర్ల రజిత,దారం స్రవంతి,షైరిన్,ఐలయ్య,సుధాకర్ తదితరులు ఉన్నారు.గుండాటి శ్రీనివాస్ రెడ్డి,శబానా మహమ్మద్,సయ్యద్ ఖలీల్,మాసూమ్ ఖాన్, ముల్కలా యోనా,జాఫర్,నదీమ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లు దగ్ధం రోడ్డున పడిన నిరుపేద గిరిజన కుటుంబం

**● ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు! ● మానవత్వం చాటిన జర్నలిస్టు బేతమళ్ళ సహదేవ్, కాంగ్రెస్ సీనియర్ నేత వాగ్యానాయక్**

**● ఆర్థిక సహాయం చేసి ఆదుకోండి : బాధితులు భూక్య సాయి**



**మహబూబాబాద్ జిల్లా, కురవి,డిసెంబర్ 29 : (పి.సి.డబ్ల్యూ న్యూస్):** కురవి మండలం చీమ్లా తండాలో విషాద ఘటన చోటుచేసుకుంది. తండాకు చెందిన నిరుపేద గిరిజన కుటుంబం భూక్య మంజుల, ఆమె భర్త భూక్య సాయి వారి ఇద్దరు కుమారులు నివసిస్తున్న గుడిసె రాత్రి సమయంలో అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న బియ్యం, వంట సామగ్రి, దుస్తులు, మంచాలు, దుప్పట్లు, రోజువారీగా కూలీ పనిచేసి పోగుచేసుకున్న రూ. 60 వేలు నగదు, పూర్తిగా కాలిపోయాయి. ఒక్కసారిగా ఆశ్రయం కోల్పోయిన కుటుంబం వీధిన పడటంతో దిక్కుతోచని స్థితిలో రోదిస్తోంది.ఈ విషాదాన్ని న్యూస్ కవరేజ్ కోసం అక్కడికి వెళ్లిన తీయుడబ్ల్యూజె (ఐజెయు) దాడుల నియంత్రణ కమిటీ కో-కన్వీనర్, సీనియర్ జర్నలిస్ట్ బేతమళ్ళ సహదేవ్ ప్రత్యక్షంగా చూసి చలించిపోయారు. మానవత్వంతో ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన సహకారంతో ప్రేరణ పొందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాగ్యానాయక్ కూడా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. ఈ సందరరేగా బాధితులు మాట్లాడుతూ, తమకు తలదాచుకునే స్థలం గూడు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కనీసం తాత్కాలిక నివాసం, నిత్యావసర వస్తువులు, ఆర్థిక సహకారం అందించాలని కోరారు.రోడ్డున పడిన గిరిజన కుటుంబానికి అండగా నిలిచిన జర్నలిస్ట్ బేతమళ్ళ సహదేవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాగ్యానాయక్‌ల మానవీయ స్పందనపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజలు, పెద్దలు, యువకులు, స్వఛరేద సంస్థలు ముందుకు వచ్చి మరింత సహాయం అందించాలని కోరుతున్నారు.బాధితుడు భూక్య సాయి ఫోన్ పే నెంబర్: 9392363848

## ఫెర్టిలైజర్ బుకింగ్ ఆప్‌ని సద్వినియోగం చేసుకోగలరు : ఎమ్మార్వో వినోద్ కుమార్

**పెద్దవంగర డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పెద్ద వంగర మండలంలోని రైతులు యూరియా మరియు ఎరువుల కోసం వ్యవసాయ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం వారు జారీ చేసిన ఆప్ ఉపయోగించుకోవాలి అని పెద్ద వంగర ఎమ్మార్వో వినోద్ కుమార్ తెలియజేశారు. ఆ ఆప్ ని ఎలా వాడాలో స్వయంగా వారు ఇలా వివరించారు. రైతులు మొబైల్ ఫోన్ లోని ప్లే స్టోర్ లోని ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్ ను డౌన్లోడ్ చేసుకువాలి. ఫోన్ నెంబర్ ద్వారా వచ్చే OTP, అనంతరం పాస్ బుక్ నెంబర్ నమోదు చేసుకోవాలి.ఇంట్లోనే ఉండి ఆప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవచ్చు అని, రైతులకు సరిపడా స్టాక్ అందుబాటులో ఉంది అని,యూరియాకు ఎటువంటి కొరత లేదు, మీకు అందుబాటులో ఉన్న షాప్ లను సెలెక్ట్ చేసుకోగలరు.అలాగే స్థానిక AEO, GPOలు, వాలంటీర్ల ల ద్వారా సహాయం పొందగలరు. ఎటువంటి సహాయం కావాలన్నా వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖల ద్వారా సహాయం పొందగలరు మరియు వ్యవసాయ శాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ : 18005995779.

# శ్రీ వెంకటేశ్వర కాలనీలో స్మశాన వాటిక నిర్మించండి

**కాకతీయ కెనాల్ రహదారి అభివృద్ధి కోసం చర్యలు చేపట్టండి..**

**- జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్, ఎస్సారెస్పీ ఎస్ ఈ ఈ ఈ, మానకొండూరు ఎమ్మెల్యేకు శ్రీ వెంకటేశ్వర కాలనీ బాధ్యులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్రల వినతి...**

**- ప్రజావాణిలో ఫిర్యాదు...**









**కరీంనగర్,డిసెంబర్29(పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూరు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ ఏర్పడి దాదాపు 30 సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఇక్కడి ప్రాంతంలో చనిపోయిన వ్యక్తుల అంతిమ దహన సంస్కారాలు చేపట్టడానికి స్మశాన వాటిక లేని దయనీయ పరిస్థితి ఉందని, వెంటనే స్మశాన వాటిక నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రోజున శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర లు ప్రజా వాణి లో ఫిర్యాదు చేశారు. అలాగే మున్సిపల్ కమిషనర్, ఎస్సారెస్పీ ఎస్ ఈ, ఈ.ఈ, మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో వినతి పత్రం సమర్పించారు. ముఖ్యం గా శ్రీ వెంకటేశ్వర కాలనీ లో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు చేపట్టడానికి స్మశాన వాటిక విషయంలో అనేక ఇబ్బందులు పడుతున్నామని, సమస్య పరిష్కారం కోసం 10 సంవత్సరాల గా ప్రజా ప్రతినిధులకు, అదికారులకు మొర పెట్టుకొని, అనేక విజ్ఞప్తులు చేసిన పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లుగా తమ కాలనీలో చనిపోయిన వారి దహన సంస్కారాలను మా ఏరియాకు సమీపంలో ఉండే ఎల్ఎండి కాకతీయ కాలువ ఒడ్డున నిర్వహిస్తున్నామనీ, ముఖ్యంగా స్మశాన వాటికగా తాము ఉపయోగిస్తున్న ఇక్కడి ప్రాంతానికి నేటికీ సరైన వసతులు, సదుపాయాలు లేని కారణంగా అంతిమ దహన సంస్కారాలు చేపట్టే విషయంలో చనిపోయిన వ్యక్తుల బాధిత కుటుంబాలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు.తమ శ్మశాన వాటికకు సమీపంలోనే కాకతీయ కాల్వ ఒడ్డు పక్కనే ఇతర మతాల కు సంబంధించిన స్మశానవాటికలు, ఈద్గా కూడా ఉన్నాయని పేర్కొన్నారు.దహన సంస్కారాల కోసం తామ కాలనీ ప్రజలు కాకతీయ కాలువ ఒడ్డున వినియోగిస్తున్న స్థలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి , అవసరమైనసదుపాయాలు కల్పించాలని, స్మశాన వాటిక కు అవసరమైనంత స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు. అలాగేకాల్వ పరిసర ప్రాంతాలలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు, స్థానికంగా నివాసముండే ప్రజలకు , మూడు మతాల ( హిందూ , ముస్లిం, క్రిస్టియన్స్ ) ల అంతిమ దహన సంస్కారాల కు వినియోగిస్తున్న కాకతీయ కాలవ కట్ట రహదారిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకొని , కట్ట పరిసర ప్రాంతాల్లో చెత్త చెదారం వేయకుండా చర్యలు తీసుకోగలరని ఈ సందర్భంగా వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్‌ను కలిసిన పిడమర్తి




**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాల గురించి చర్చించారు. కాంగ్రెస్ పార్టీ పేద, బడుగు బలహీన వర్గాలకు చేరువై, వారి హృదయాలలో చిరస్థాయిగా కాంగ్రెస్ పార్టీ బలమైన పార్టీగా నిలిచిపోతుందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వక్కల గడ్డ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితానుభవం, సామాజిక సంఘర్షణే కవిత్వం: తగుళ్ళ గోపాల్




**హనుమకొండ,డిసెంబర్29(పీసీడబ్ల్యూ న్యూస్):** లిట్ టాక్ విమర్శ వేదిక ఆధ్వర్యంలో ఈ రోజు కేంద్ర సాహిత్య ఆకాడమీ యువ పురస్కార గ్రహీత, కవి తగుళ్ళ గోపాల్ గారితో " వర్తమాన కవిత్వ స్వరూపం" అనే అంశంపై అంతర్జాల ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లిట్ టాక్ నిర్వాహకులు ఆచార్య జొన్నలగడ్డ వేంకటరమణ ( మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం), ఆచార్య గంపా వెంకటరామయ్య ( డిల్లీ విశ్వవిద్యాలయం) . డా. గండు మహేందర్ (సహ ఆచార్యులు,కాకతీయ కళాశాల, హనుమకొండ), డా. మంత్రి శ్రీనివాస్ ( కవి, విమర్శకులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు,బాసర) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ముఖాముఖీ కార్యక్రమంలో డా. లక్ష్మణ చక్రవర్తి ( తెలంగాణ విశ్వవిద్యాలయం). డా. సుంకర గోపాల్( సహాయ ఆచార్యులు, విమర్శకులు), డా.ఇడికోజు శ్రీనివాసా చారి ( స్టేట్ రిసోర్సు పర్సన్, విద్యా శాఖ) తదితరులు పాల్గొన్నారు. ఈ ముఖాముఖీ కార్యక్రమంలో కవి తగుళ్ళ గోపాల్ గారు తన సాహిత్య ప్రయాణాన్ని, వర్తమాన తెలుగు కవిత్వంలోని అంశాలను వివరించారు. తగుళ్ళ గోపాల్ గారు సాహితీ వేత్తల ప్రశ్నలకు సమాధానాలిస్తూ జీవితానుభవం, సామాజిక సామాజిక సంఘర్షణే కవిత్వం అని పేర్కొన్నారు. కవిత్వం అట్టడుగు వర్గాల జీవితా న్ని ప్రపంచానికి తెలియజేయడంతో పాటు వారి ఉన్నతికి దోహదపడుతుందని తెలిపారు. జీవితానుభవంలోని వస్తువు సాహిత్యంగా మారే క్రమంలో తనకు సరిపోయే ప్రక్రియను అభివ్యక్తి ఎంచుకుంటుందని అన్నారు. అభివ్యకిని బట్టి దండ కడియం కవితా సంపుటాన్ని, ఎనిమిది కథలను తాను రాశానని తెలిపారు. సాహిత్య విమర్శ ను సామాన్య ప్రజలకు దగ్గరగా చేయయయాలని లేఖా విమర్శ రచించానని తెలిపారు. కవి జీవిత నేపథ్యం భాషను, కవిత్వంలో మెటఫర్లను నిర్ణయిస్తుందని అన్నారు. లిట్ టాక్, విమర్శ వేదిక ప్రతీ వారం నిర్వహిస్తున్న కార్యక్రమం సాహిత్య అభిమానులకు, విద్యార్థులకు, కవి రచయితలకు అనేక నూతన విషయాలను తెలుసుకునేలా నిర్వహించబడుతున్నది.

# కోతుల నివారణకు చర్యలు చేపట్టిన ఖానాపురం గ్రామపంచాయతీ సర్పంచ్

- ఉప సర్పంచ్, పాలకవర్గం ప్రజలు గ్రామస్తులతో సమావేశం నిర్వహించిన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్
- కోతుల బెడద నుండి రక్షణ కోసం విరాళాలతో గొప్ప మనసును చాటుకున్న ఖానాపురం గ్రామస్తులు
- పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసిన సర్పంచ్ దాసరి రమేష్
- కోతుల నివారణ కోసం భవిష్యత్తు ప్రణాళిక కోసం కమిటీ ఏర్పాటు చేసిన గ్రామస్తులు
- కమిటీ అధ్యక్షుడిగా డెంకల వెంకటేశ్వర్లు సభ్యులుగా వార్డు సభ్యులు, గ్రామస్తులు
- గ్రామ మాజీ ప్రజా ప్రతినిధుల సూచనలు, సలహాలతో ముందుకు సాగిన గ్రామసభ






**ఖానాపూర్ డిసెంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీలో కోతుల నివారణ ప్రధాన లక్ష్యంగా సోమవారం నాడు గ్రామంలో సర్పంచ్ దాసరి రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామస్తులతో కూడిన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోతులను గ్రామం నుండి తరలించడం కోసం గ్రామస్తులు మాజీ ప్రజా ప్రతినిధులు ఇచ్చిన సూచనలను విధివిధానాలను తెలుపడం జరిగింది. సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ గ్రామంలో మన గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి తొలగించుకోవడం కోసం అందరం ఐక్యమత్యంగా ముందుకు సాగి గ్రామస్తుల విజయంగా ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. గ్రామంలో ప్రధాన సమస్య అయినటువంటి కోతుల నుండి విముక్తి కోసం ప్రతి ఒక్కరూ తనకు నచ్చిన విరాళాన్ని ప్రకటించాలని కోరారు. అనంతరం గ్రామంలో కోతుల నుండి విముక్తి కోసం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది కమిటీ అధ్యక్షుడిగా డెంకల వెంకటేశ్వర్లు మరియు గ్రామస్తులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజువార్డు సభ్యులు వేములపల్లి వెంకట ప్రసాద్ రావు, అజహార్ చలిగంటి మల్లికార్జున్ గుండ్లపల్లి విజయ్, గుండ్లపల్లి మంజుల, తోటకూరి సంధ్య రాజు, భూక్య స్రవంతినవీన్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ సర్పంచులు పరుచూరి సుబ్బారావు, తక్కలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీలు బోడ పూలు నాయక్, మద్రి రామస్వామి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# మానవతా సేవా కార్యక్రమం




**మల్లంపల్లి మండల ప్రతినిధి డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి సూచనలతో, మల్లంపల్లి కాంగ్రెస్ మండల నాయకుడు మూల గణేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మానవతా సేవా కార్యక్రమం నిర్వహించబడింది. మల్లంపల్లి మండలం కుమ్మరి పల్లె గ్రామానికి చెందిన బండారి సమ్మయ్య గారు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మూల గణేష్ రెడ్డి గారు గ్రామానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టసమయంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మృతుడు బండారి సమ్మయ్య గారి దశదిన కర్మ కార్యక్రమానికి అవసరమైన 50 కేజీల బియ్యాన్ని స్వయంగా అందజేసి సహాయం చేశారు. మూల గణేష్ రెడ్డి గారి ఈ సహాయ చర్య గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. రాజకీయాలకు అతీతంగా మానవత్వాన్ని ముందుకు తెచ్చి, అవసర సమయంలో ప్రజలకు అండగా నిలవడం ఆయన నాయకత్వ లక్షణాలకు నిదర్శనంగా గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, మూల గణేష్ రెడ్డి గారు ఎప్పటికప్పుడు గ్రామ సమస్యలపై స్పందిస్తూ ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ఇటువంటి నాయకుడు తమ మండలానికి లభించడం గర్వకారణమని తెలిపారు. కుమ్మరి పల్లె గ్రామ ప్రజలు ఈ సందర్భంగా మాట్లాడుతూ, మృతుడి కుటుంబానికి ధైర్యం నింపిన మూల గణేష్ రెడ్డి గారి సేవా భావనకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలానే ప్రజల మధ్య ఉండి, సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే పెండ్లి రోజు సందర్భంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు







- క్యాంపుకు విశేష స్పందనగా గ్రామ ప్రజలు హాజరు
- మెడికల్ క్యాంపును ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కవిత బాలకృష్ణ
- రోగులకు మందులను అందజేసిన సర్పంచ్ కవిత బాలకృష్ణ
- మెడికల్ క్యాంప్ నిర్వహించిన మల్లారెడ్డి నారాయణ హైదరాబాద్ హాస్పిటల్

**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** అసలే చలికాలం బయటికి వచ్చే సమయం కాదు ఇది. అందులో వృద్ధులు వారికి ఏ ఆపది వచ్చినా కూడా ఎవరూ పట్టించుకునే రోజులు కావు అలాంటి వారికి నేనున్నానంటూ చేదోడు వాదోడుగా సహాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన విసం పల్లి కవిత బాలకృష్ణ గుర్తుర్ గ్రామ సర్పంచ్ ,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతుల వివాహ మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. మల్లారెడ్డి నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిని పిలిపించి ప్రతి వ్యక్తిలోని అనారోగ్య సమస్య లను పరిశీలించడానికి వారికున్న బాధలను ఎవరికీ చెప్పుకోలేక మదన పడుతున్న సమయంలో వృద్ధులకు ఈ వైద్య క్యాంపు ఎంతో మేలు చేసిందని చెప్పుకోవ చ్చు. మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలంలోని గుర్తుర్ గ్రామపంచాయతీలో సోమవారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయగా విశేష స్పందన కలిగింది. ఈ మెడికల్ క్యాంపు గ్రామ సర్పంచ్ కవితా బాలకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంపును ప్రారంభించారు పరీక్షల అనంతరం వారి చేతుల మీదుగానే రోగులకు మందులను అందజేశారు. గ్రామస్తులను ఉద్దేశించి వచ్చిన వైద్యులు ప్రతి ఒక్కరికి ఎంతో ఓర్పుతో పరీక్షలు నిర్వహించారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతుల వివాహ మహోత్సవ పురస్కరించుకొని సర్పంచ్ కేక ని కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు అందజేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు వార్డు మెంబర్లు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనేకమంది మహిళలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని సర్పంచ్ను గ్రామస్తులు కోరారు. ఇంతటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ కవితా బాలకృష్ణ లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో ఓర్పుతో రోగులను వైద్యులు పరీక్షలు నిర్వహించినందుకు కవితా బాలకృష్ణ కూడా వారికి ధన్యవాదాలు తెలిపారు.



# వ్యవసాయ సాగుకు యూరియా ఉంది

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**





**హన్మకొండ,డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సభ్యసాచి గోష్, రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి కె.సురేంద్రమోహన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, సహకార, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా అందు బాటులో ఉందని, కార్యచరణ ప్రకారం ప్రణాళికా బద్ధంగా రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు. ఇందు కొరకు ప్రభుత్వం యూరియా యాప్ రూపొందించి రైతులకు అందుబాటులో ఉంచిందని, పైలట్ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని పెద్దపల్లి, నల్గొండ, జనగామ, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలను ఎంపిక చేసి మొదటగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయా జిల్లాలలో అమలవుతున్న యాప్ నిర్వహణపై జిల్లాల కలెక్టర్లు, అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని యాప్ పై రైతుల అభిప్రాయం తెలుసుకోవాలని సూచించారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ, త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. యూరియా పంపిణీ పై ప్రత్యేక అధికారులను నియమించి యూరియా సరఫరాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. రైతుల సౌకర్యార్థం రాష్ట్రస్థాయిలో టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5770 ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా స్థాయిలో హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు చేయాలని, యూరియా పంపిణీ, రవాణాపై టాస్క్ ఫోర్స్ బృందాన్ని నియమించి, యూరియా తప్పు త్రోవ పట్టకుండా పర్య వేక్షించాలని తెలిపారు. యూరియా పంపిణీ సమయంలో పట్టాదారు పాసుపుస్తకం లో నమోదైన భూ విస్తీర్ణం ప్రకారం అవసరమైన యూరియా సంబంధిత రైతుకు అందించాలని, అవసరానికి మించి యూరియా పంపిణీ చేయవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, యూరియా యాప్ ద్వారా ఆన్ లైన్ మాత్రమే కాకుండా ఆఫ్ లైన్ లో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు అవసరమైన యూరియా అందుబాటు లో ఉందని తెలిపారు. యూరియా పంపిణీ కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ యూరియా పంపిణీ కేంద్రంలో బయట తప్పనిసరిగా కనీసం 3 కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా బుకింగ్ మొబైల్ యాప్ 10 రోజులలో అమలు చేయడం జరుగుతుందని, యాప్ కు సంబంధించిన క్యూఆర్ కోడ్ ను ప్రతి యూరియా పంపిణీ కేంద్రంలో ప్రదర్శించాలని తెలిపారు. పంపిణీ కేంద్రంలో యూరియా పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని, యూరియా కొరకు వచ్చిన రైతు తిరిగి వెళ్ళకుండా నిబంధనల ప్రకారం పంపిణీ చేయాలని తెలిపారు. ప్రతి రోజు రైతులకు పంపిణీ చేసిన వివరాలతో పాటు మిగిలి ఉన్న నిల్వలను పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. యూరియా పంపిణీ కేంద్రాలలో ప్రతిరోజు ఉదయం 6 గంటలకు పంపిణీ ప్రక్రియ ప్రారంభించాలని, యూరియా పంపిణీ పై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలోని రైతులకు వ్యవసాయ సాగు కొరకు యూరియా పంపిణీ చేయాలని, టి – పాస్ లో వివరాలు స్పష్టంగా ఉండాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకూడదని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ కలుపుకుని జిల్లాలోని దుకాణాల ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ భర్త పై దాడి కేసు కుట్రనేనా ?

**- ఎమ్మెల్యే అనుచరులు భూ దందాకు సహకరించని కార్పొరేటర్ భర్త**

**- 3 కోట్ల భూమి ఎసరు పెట్టిన అనుచరులు**

**- ఆ అధ్యక్షుడు వివాదల కేంద్రం**

**హన్మకొండ,డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** కార్పొరేటర్ భర్త పై దాడి కేసు నమోదు చేయడం కుట్ర లో భాగమేనని కార్పొరేటర్ భర్త జక్కుల వెంకటేశ్వర్లు సోమవారం మీడియాతో ఒక ప్రకటన లో అన్నారు. తన వర్గానికి చెందిన కాలనీలో ప్రధాన కార్యదర్శి ఇంటి వరకు రోడ్డు పనులు చేయడం లేదన్న సమాచారంతో అక్కడికి వెళ్లిన తన పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి దుర్భాషలాడిన క్రమంలో జరిగిన చిన్న సంఘటన నియోజకవర్గ ఎమ్మెల్యే అనుచరులు కావాలనే రాజకీయంగా అణగదొక్క డానికి వేసిన భారీ స్కెచ్ అని అన్నారు. అభివృద్ధి కోసమే పార్టీ మారిన తాను డివిజన్ అభివృద్ధి చేయకుండా తమ సొంత ప్రయోజనాల కోసం పని చేయాలని ఒత్తిడి చేస్తూ మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నుంచి మంజూరు చేయించిన తమకు తెలియకుండా అభివృద్ధి జరగకూడదని ఎమ్మెల్యేతో ఒత్తిడి చేయించినట్లు తెలిపారు. **- ఎమ్మెల్యే అనుచరుల భూదందాకు అడ్డుగా ఉన్నాడని కేసు నమోదు** నక్షత్ర కాలనీ ని ఆనుకుని ఉన్న వెంచర్ లో భూ వివాదం ఉన్న ప్లాట్ లో ఎమ్మెల్యే అనుచరులు చొరబడి అక్రమంగా వారిని బెదిరించి మూడు కోట్ల భూమిని కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆ విషయంలో కార్పొరేటర్ భర్త తమకు సహకరించడం లేదని నానా రకాలుగా వేధింపులకు గురిచేసి, కేసులు నమోదు చేసే ప్రయత్నంతో ఇలాంటి కేసులలో ఇరికించేందుకు ఇలాంటి కుట్రలు చేస్తున్నారని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి, ప్రజల అభివృద్ధి కోసం పాటుపడే నన్ను ఇలాంటి కేసులు ఏమి చేయలేవని ప్రజలందరికీ అన్ని విషయాలు అర్థం అవుతున్నాయని అన్నారు. **- బాలానగర్ గా నామకరణం(602/2022)** 1986 సంవత్సరంలో బాలయ్య నాగయ్య జ్ఞాపకార్థం అక్కడ ఓ వెంచర్ చేయడం జరిగిందని 2018, 2019, 2020 సంవత్సరాలలో పలువురు కొన్ని ఇండ్లు నిర్మాణం చేసుకొని కాలనీ వాసులు నక్షత్ర కాలనీ అని పేరు పెట్టుకున్నారని అదే క్రమంలో అప్పట్లో 2021లో కార్పొరేటర్ కాలనీ వాసుల తో ఆ కాలనీ నుండి పక్క కాలనీకి రోడ్డు కోసం తన సొంత ఖర్చులతో తొమ్మిది లక్షల రూపాయలు తో ఓ ప్లాట్ కొని రోడ్డు వేసే విధంగా, మిగిలిన స్థలంలో కాలనీకి కమ్యూనిటీ హాల్ నిర్మించే విధంగా ఒప్పందం చేసుకుని కాలనీ పేరు బాలనగర్ (రిజిస్ట్రేషన్ నెంబర్ 602/2022)గా మార్చడానికి అంగీకరించారని తెలిపారు. కొత్త ప్రభుత్వం రాగానే ఎమ్మెల్యే అనుచరులు పాత కాలనీ అధ్యక్షున్ని తప్పించి తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తిని నూతన అధ్యక్షుని గా పెట్టుకుని సుమారు 3 కోట్ల విలువైన ఆ భూమిని కాజేసేందుకు తన మీద కేసులు వేసి, అనేక ఆరోపణలు పెడుతూ రాజకీయ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. **- ఆ అధ్యక్షుడు వివాదాలకు కేంద్రం** నక్షత్ర కాలనీ( బాలనగర్) కాలనీలో అధ్యక్షుడిగా కొనసాగుతున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు రియల్ ఎస్టేట్ వ్యవహారాలు చేస్తూ ఆ చుట్టుపక్కల కాలనీల లో ఆ ప్రాంతంలో పలు భూ వివాదాలకు పంచాయతీల కు కేంద్రంగా మారారని చుట్టుపక్కల కాలనీ వాసులు పలువురు తెలుపుతున్నారు. నక్షత్ర కాలనీ పక్కనగల సుమారు మూడు కోట్ల విలువగల భూమిలో పలు వివాదాస్పద ప్లాట్లను కొందరి రియల్ ఎస్టేట్ వ్యాపారుల వద్ద కొనుగోలు చేసి అమ్మినట్లు తెలుస్తుంది ఈ నేపథ్యంలో పలువురు ఆ అధ్యక్షునిపై కేయూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది.

# సాక్షి దినపత్రిక పోన్ఇన్‌లో భాగంగా చిట్యాల ఉపసర్పంచి బుర్ర వెంకటేష్ గౌడ్

**• సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**




**చిట్యాల డిసెంబర్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో చలి తీవ్రత రోజురోజుకు పెరగడం ప్రజలు ఇబ్బంది పడడంతో వృద్ధులు పిల్లలు తో పాటు మహిళలు దగ్గు జలుబుతో బారిన పడుతున్న తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్ల మధుసూదన్ ఫోన్ ఇన్ లో భాగంగా చిట్యాల బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఫోన్ చేసి చిట్యాల మండల కేంద్రంలో ఉన్నటువంటి సివిల్ ఆస్పత్రి ఒకప్పుడు వరంగల్ జిల్లాలోనే పేరుగాంచిన ఆసుపత్రి అని కానీ వైద్యుల కొరత ఉన్నదని సరైన వైద్యం అందించక భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆస్పత్రికి మరియు ఎం జి ఎం కి రోగులను పంపుతున్నారని అదేవిధంగా అందులో పని చేసే సిబ్బంది సమయపాలన పాటించకుండా వారికి ఇష్టం వచ్చిన విధంగా వస్తూ వెళ్తూ నెల నెల జీతం తీసుకుంటున్నారని కనీసం అటెండర్లు డ్రెస్ కోడ్ వేసుకోకుండా తిరుగుతూ అక్కడ డ్యూటీ చేసినట్టు చేస్తున్నారని తెలియజేయగా వారు వెంటనే స్పందించి కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి వీటన్నిటి సమస్యలను పరిష్కరిస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది

# చక్రవర్తి ఆసుపత్రినీ తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ




**హన్మకొండ,డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆస్పత్రుల యాజమాన్యాలు రోగులకు వారి బంధువులకు చికిత్స నిమిత్తం దాదాపుగా అయ్యే ఖర్చును తెలియజేయడమే కాకుండా రోగి యొక్క స్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని కౌన్సిలింగ్ నిర్వహించాలని, రికార్డులను సరిగా నిర్వహించాలని హనుమకొండ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఏ అప్పయ్య ఆదేశించారు. వివిధ సామాజిక మాధ్యమాలలో వచ్చిన వార్తలకు స్పందించి ఆయన సోమవారం చక్రవర్తి హాస్పిటల్ ను తనిఖీ చేశారు. 27 తేదీన మరణించిన ఎండి షరీన్ కు సంబంధించిన కేస్ షీటును , ట్రీట్మెంట్ ప్రోటోకాల్ను పరిశీలించారు. ఏ డాక్టర్లు ఏ టైంలో సందర్శించారు, సంబంధించిన మిగతా పూర్తి సమాచారాన్ని అందించాలని నోటీసు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన డి ఎం హెచ్ ఓ జారీ చేసిన , అలాగే ఇతర సంబంధిత అనుమతి పత్రాలతో పాటుగా తారిప్ లిస్ట్, సందర్శిస్తున్న డాక్టర్ వివరాలు , ల్యాబ్ లను పరిశీలించారు. అనుమతి పత్రాలు అన్నింటిని రిసెప్షన్ లేదా అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన పేషంట్లతో వారి బంధువులతో మాట్లాడారు. ఇప్పటివరకు ఎంత పే చేశారు, మీకు ఎప్పటికప్పుడు రోగి స్థితిని తెలియజేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల ఫీజు, ల్యాబ్ ఇతర పరీక్షలకు ఎంత తీసుకుంటున్నారు వాటికి సంబంధించిన ధరల పట్టికను చూశారా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లకు మానవీయ కోణంలో చికిత్స అందించాలన్నారు. అనంతరం మహి హాస్పిటల్ ను సందర్శించి అనుమతి పత్రాలతో పాటు వివిధ విభాగాలను తనిఖీ చేశారు ప్రోగ్రాం అధికారి మాతా శిశు సంక్షేమం డాక్టర్ రుబీనా గ్రావిడ్ హోమ్, విజయ డయాగ్నొస్టిక్స్ కళ్యాణి హాస్పిటల్ , లుమినిస్ హాస్పిటల్ లను తనిఖీ చేశారు. సి సెక్షన్ సాధారణ ప్రసవాలు ఎంటీపి మరియు ఫామ్ రికార్డులను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న గర్భిణీ స్త్రీలతో పాటు బాలింతల తో వారి బంధువులతో మాట్లాడుతూ నార్మల్ డెలివరీ వలన లాభాలను గురించి తెలియజేస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభించే సేవలను వినియోగించుకోవాలన్నారు. స్టాటిస్టికల్ అధికారి జి ప్రసన్నకుమార్ , హెచ్ఈఓ రాజేశ్వర్ రెడ్డి, సందీప్ లు పాల్గొన్నారు.



# ములుగుమల్లంపల్లి మధ్యలో పెద్దపులి సంచారం..







**• గ్రామాల్లో ఉలిక్కిపాటు, అప్రమత్తమైన అటవీశాఖ**

**మల్లంపల్లి మండల ప్రతినిధి డిసెంబర్ 29 (పీసీడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో పెద్దపులి సంచారం గ్రామస్తుల్లో తీవ్ర భయాం దోళనలకు కారణమవుతోంది. ములుగుమల్లంపల్లి ప్రధాన రహదారి మధ్యలో ఉన్న అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు స్థానికులు గుర్తించడంతో ఒక్కసారిగా ఉలిక్కిపాటు నెలకొంది. గత మూడు రోజులుగా రాత్రి వేళల్లో పులి కదలికలు కనిపించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అర్ధరాత్రి సమయంలో మల్లంపల్లి పరిసరాల్లోని పొలాల వద్ద పెద్దపులి సంచరిస్తూ కనిపించిందని రైతులు తెలిపారు. పశు వులను మేపేందుకు వెళ్లిన కొందరు రైతులు పులి కదలికలను చూసి భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. మరికొందరు గ్రామస్తులు పులి అడుగు జాడలను స్పష్టంగా గుర్తించి అటవీ అధికారులకు సమాచారం అందించారు.పెద్దపులి సంచారం కారణంగా ములుగుమల్లంపల్లి రహదారిపై ప్రయాణి ంచే వాహనదారులు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించడం ప్రమాదకరమని గ్రామ పెద్దలు హెచ్చరిస్తున్నారు. పిల్లలు, వృద్ధులు అవసరం లేని సమయంలో బయటకు రాకుండా ఉండాలని సూచిస్తున్నారు.పులి దాడి భయం కారణంగా రైతులు తమ పశువులను రాత్రిపూట బయట ఉంచడం మానేశారు. కొందరు రైతులు పశువులను ఇళ్లకు దగ్గరగా కట్టేసి కాపలా పెడుతున్నారు. పొలాల వద్ద విద్యుత్ లైట్లు వేసి అప్రమత్తత చర్యలు చేపడుతున్నారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. పులి కదలికలపై నిఘా పెంచిన అటవీ సిబ్బంది ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేసి పులి సంచార మార్గాలను గుర్తించే ప్రయత్నాలు ప్రారంభించారు. అవసరమైతే గ్రామాల చుట్టూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు అటవీ గస్తీని మరింత కట్టుదిట్టం చేస్తామని అధికారులు తెలిపారు. అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ, ప్రజలు ఒంటరిగా అటవీ ప్రాంతాల వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాత్రి వేళల్లో అటవీ మార్గాలు, పొలాల వైపు వెళ్లకుండా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని కోరారు. పెద్దపులి సంచారం వల్ల గ్రామాల్లో భయాందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో, అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుని ప్రజల భద్రతను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు. పులి అటవీ ప్రాంతానికి పూర్తిగా చేరే వరకు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.



# పొన్నం అశోక్ గౌడ్ నామినేషన్

### - హైదరాబాద్‌కు తరలిన న్యాయవాదులు





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్29(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో భాగంగా సోమవారం పొన్నం అశోక్ గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. కరీంనగర్ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యం లో పొన్నం అశోక్ గౌడ్ కు మద్దతుగా కరీంనగర్ కోర్టు నుండి హైద్రాబాద్ కు 2 బస్సులలో బయలుదేరి నామినేషన్ కార్యక్రము లో భారీ గా హాజరైనారు. ఈ ఎన్నికల్లో పొన్నం అశోక్ గౌడ్ భారీ మెజారిటీ తో గెలవాలని, ముందస్తు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ బాధ్యులు పాల్గొన్నారు.

# మతి భ్రమించి మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజులు రాజకీయంగా ఎదగలేక, కాంగ్రెస్ పార్టీ పై చిల్లర ఆరోపణలు చేస్తున్నారని, జిల్లాలో 565 గ్రామపంచాయితీలు ఉంటే 370 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింధని, పంచాయితీ ఎన్నికలలో ప్రజలు చెదరించిన వారి బుద్ధి మారలేదని విమర్శించారు. చట్టం ముందు అందరూ సమానులేనని, కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం గానీ, నాయకులు గాని భౌతిక దాడులను ప్రోత్సహించదని అన్నారు, ప్రజా పాలనలో 6 గారంటీలు సక్రమంగా అమలు పరుస్తూ బడుగు బలహీన, అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేరువ కావడం చూసి రాజకీయంగా ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం సరైనది కాదని హితవు పలికారు, కాంగ్రెస్ పార్టీ పార్టీపై ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హెచ్చరించారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు శాంతి కాముముకులని, వారు శాసన సభ సభ్యులుగా ఎన్నికైన నాటి నుంచి గత మధిర నియోజకవర్గానికి, ప్రస్తుత మధిర నియోజకవర్గానికి ఎంత తేడా ఉందో మధిర నియోజకవర్గ ప్రజలకు తెలుసని అందుకే వారిని గత నాలుగు(4) సార్లు గెలిపించారని గుర్తు చేశారు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వీరయ్య, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కమల్ రాజ్ లకు భట్టి విక్రమార్క మల్లుని విమర్శించే స్థాయి కాదని హితవు పలికారు.

# నేరాల నియంత్రణ కోసం ప్రత్యేక డ్రైవ్

### • ఎలికట్ట చౌరస్తాలో పోలీసుల ప్రత్యేక డ్రైవ్

**షాద్ నగర్, డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** షాద్‌నగర్ పట్టణంలో నేరాలకు అడ్డుకట్ట వేసే దిశగా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. పట్టణ కేంద్రంలోని ఎలికట్ట చౌరస్తాలో ఎస్ఐ రామచందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీలు నిర్వహించి, అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ప్రశ్నించారు.ప్రజల భద్రతే లక్ష్యంగా నేరాల నియంత్రణ కోసం ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లను నిరంతరం కొనసాగిస్తామని ఎస్ఐ రామచందర్ తెలిపారు.ముఖ్యంగా రాత్రి వేళల్లో గస్తీ పెంచడంతో పాటు, అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పట్టణంలో శాంతి భద్రతలు కాపాడటంలో ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని,అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ డ్రైవ్‌లో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సేవలో తొమ్మిదిరేకుల గ్రామం ఆదర్శంగా నిలవాలి

### • మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

**కేశంపేట్, డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కేశంపేట్ మండలంలోని తొమ్మిదిరేకుల గ్రామ నూతన పాలకవర్గం బాధ్యతాయుతంగా పనిచేసి గ్రామాభివృద్ధిలో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించాలని కేశంపేట మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఆకాంక్షించారు. గ్రామ నూతన సర్పంచ్ బి. కవితా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కవితా కరుణాకర్ రెడ్డితో పాటు ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను విశాల శ్రవణ్ రెడ్డి శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ప్రజా తీర్పును గౌరవిస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆమె కోరారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం మరియు తాగునీటి సమస్యల పరిష్కారానికి నూతన పాలకవర్గం ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అందరూ సమష్టిగా పనిచేసి తొమ్మిదిరేకులను మండలంలోనే మేటి గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ముఖ్య నేతలు,వార్డు సభ్యులు, యువకులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# పులి మామిడి బాలమ్మ దశదిన కర్మకు హాజరైన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

**కేశంపేట్, డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హైదరాబాద్ బండ్లగూడ లో తన కార్యాలయంలో పనిచేసే వ్యక్తి పులిమామిడి వెంకటేష్ గౌడ్ తల్లి బాలమ్మ ఇటీవల మృతి చెందిన కారణంగా ఈరోజు వారి నివాసం లో జరిగిన పులిమామిడి బాలమ్మ దశదినకర్మకు హాజరైన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజ్ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిజాంబవని వారసులం ఆదిలోనే ఈ దేశాన్ని ఏలినోల్లం







### - దళితరత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్
### - మాదిగలు ఈ దేశాన్ని పాలించారు
### - ఘనంగా ప్రపంచ మాదిగల దినోత్సవం
### - మాదిగల దినోత్సవం సందర్భంగా 2కె రన్

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆదిజాంబవని వారసులం ఆదిలోనే ఈ దేశాన్ని ఏలినోల్లం అని దళితరత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ అన్నారు. డిసెంబర్ 29 ప్రపంచ మాదిగల దినోత్సవం పురస్కరించుకొని మాదిగ ఫ్రెంట్ ఆధ్వర్యంలో మాదిగ దళితరత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం నగరంలో మొదటి వార్షికోత్సవాన్ని కేక్ కాట్ చేసి మాదిగల ప్రపంచ దినోత్సవ కార్యక్రమంను ఖమ్మం బైపాస్ రోడ్డులో జగ్జీవన్ రామ్ విగ్రహానికి మాదిగఫ్రంట్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం 2కె రన్ ప్రారంభించిన మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర నాయకులు కొత్తపల్లి గురుప్రసాద్ మాట్టాడుతూ.. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దళితులకు, వెనుకబడిన వర్గాలకు అందించిన రాజ్యాంగ ఫలాలను కేంద్ర ప్రభుత్వం వాటిని కాలరాయాలని చూస్తుందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాబు జగజీవన్ రామ్ విగ్రహం దగ్గర నుండి మాదిగల 2కె రన్ ప్రారంభమై అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆదిజాంబవని వారసులుగా ఆదిలోనే ఈ రాజ్యాన్ని ఏలిన రాజులం మహాదిగలం అన్నారు. కాలక్రమేనా మనువాద దురంకారానికి మాదిగ జాతి బలైంది అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అమలుపరిచిన రాజ్యాంగం ద్వారా ఈనాడు ఉద్యోగాలలో, రాజకీయ రంగాల్లో రాణిస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోతున్నామన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని బహుజన వర్గాలకు, భావితరాలకు ఆదర్శంగా నిలుపుతూ ఈ 2కె రన్ ద్వారా మాదిగలను చైతన్య పరుస్తూ ఒక్క తాటిపైకి తీసుకురావడం సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా నాయకులు పాత కోటి బిక్షం, వివిధ పార్టీల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందుకూరి వెంకటనారాయణ, సకల జనుల పార్టీ జాతీయ అధ్యక్షులు పాపిట్ల రామ్మూర్తి, సిపిఐ పార్టీ పట్టణ నాయకులు మాదుగుల నాగేశ్వరరావు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు డేవిడ్ రాజ్, మాదిగల ఫ్రెంట్ నాయకులు, ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు మాదిగ, నకిరికంటి సంజీవరావు, దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇటుకల లత, బహుజన కులాల జేఏసీ గౌరవ అధ్యక్షులు అడ్వాకకేట్, ఖమ్మం గర్జన తెలంగాణ కళాకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు పమ్మి రవి, భవన కార్మికుల సంఘం పట్టణ అధ్యక్షులు జంగం నగేష్, ఆటో కార్మికుల సంఘం పట్టణ అధ్యక్షులు కుక్కల రామకృష్ణ, 4, 5 డివిజన్ల కుల కమిటీ పెద్ద మాదిగ పగిడి ముక్కుల విజయ్, ఎడెల్లి బిక్షం, దుబాసి శ్రీనివాస్, దాసరి చంద్రశేఖర్, దళిత సంఘం నాయకులు కారం సామేలు, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి మాదిగ, మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకయ్య, బాబు మాదిగ, కొండపల్లి మధు, చంటీ, వెంకట్, రాములు, వెంకన్న, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో దిలీప్ తాళ్లూరి నామినేషన్ దాఖలు



### • ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ తరపున పోటీ





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ (ఎఫ్.ఎల్.పి) తరపున తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న దిలీప్ తాళ్లూరి సోమవారం హైకోర్టు ప్రాంగణంలోని తెలంగాణ బార్ కౌన్సిల్ కార్యాలయంలో తన నామినేషన్‌ను అధికారికంగా దాఖలు చేశారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన సీనియర్ న్యాయవాదులు, యువ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు సంఘీభావం తెలుపుతూ తమ మద్దతును ప్రకటించారు. నామినేషన్ దాఖలు అనంతరం జరిగిన సమావేశంలో దిలీప్ తాళ్లూరి మాట్లాడుతూ.. న్యాయవాదుల సంక్షేమం, వృత్తి భద్రత, గౌరవ పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సిఆర్ పీసీ సెక్షన్ 41ఏ, బి ఎన్ ఎన్ ఎస్ సెక్షన్ 35(3) వంటి కీలక అంశాలపై అసెంబ్లీ మరియు పార్లమెంట్ స్థాయిలో తాను చేసిన కృషిని గుర్తు చేస్తూ, న్యాయవాదులు అనవసర వేధింపులకు గురికాకుండా చట్టపరమైన బలమైన రక్షణ అవసరమని అన్నారు. అదేవిధంగా న్యాయవాదులకు సమగ్ర ఆరోగ్య బీమా, సామాజిక భద్రతా పథకాలు, కుటుంబాలకు భరోసా కల్పించే సంక్షేమ చర్యలు అమలుకావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ, వాటిని అరికట్టేందుకు కఠినమైన ప్రత్యేక చట్టం తీసుకురావడానికి తాను నిరంతరం పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. బార్ కౌన్సిల్ వేదికగా న్యాయవాదుల సమస్యలపై బలమైన స్వరం వినిపిస్తూ, పారదర్శకతతో కూడిన కార్యాచరణ చేపడతానని దిలీప్ తాళ్లూరి తెలిపారు. న్యాయవాదుల ఐక్యతతోనే హక్కుల పరిరక్షణ సాధ్యమని పేర్కొంటూ, బార్ కౌన్సిల్‌ను మరింత క్రియాశీలకమైన, స్పందనాత్మక సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ చట్టానికి తూట్లు







### పేదల జీవితాలతో చెలగాటం
### డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ విబి గ్రామ్ జితో శ్రమ దోపిడీకి ఆద్యం
### ఆర్ జిపిఅర్ఎస్ ఇంచార్జ్ సుభాష్ ,పిసిసి మెంబర్, జోనల్ కోఆర్డినేటర్ జావేద్

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచి పేదల జీవితాలతో కేంద్రప్రభుత్వం చాలగటం ఆడుతోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. వైరా మండల పరిధిలో పెద్దగోపతి, స్నానాల లక్ష్మీపురం గ్రామాల్లో ఆర్ జి పి ఆర్ ఎస్ ఇంచార్జీ సుభాష్ యాకర్, పీసీసీ మెంబర్, జోనల్ కోఆర్డినేటర్ మహ్మద్ జావేద్, పిసిసి మెంబర్ వడ్డే నారాయణ ల ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఉపాధి హామీ పథకం అనేది ఒక చట్టబద్ధమైన పథకముని ప్రజలు పని కావాలని ప్రభుత్వాన్ని కోరితే ప్రభుత్వం పని కల్పించాలి లేదా పరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. కానీ ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రజల హక్కును ప్రభుత్వ దయాదాక్షణ దాక్షిణ్యంగా మార్చిందని అన్నారు.గతంలో పప్రజలు ప్రతి ఏటా 100 రోజుల వరకు పనిని డిమాండ్ చేయవచ్చు .ఇప్పు డు: పభ్రుత్వం మీ పంచాయతీని గుర్తించి, బడ్జెట్ కేటాయిస్తేనేపప్రజలకు పని లభిస్తుందని అన్నారు. గతంలో ఏ గ్రామీణ ప్రాంతంలోనైనా పప్రజలు పని కోరవచ్చు ఇప్పు డు, కేంద్రపభ్రుత్వం వీబీ గ్రాంజి కింద ఏ పంచాయతీని అయితే నోటిఫైచేస్తుందో, అక్కడ మాతమ్రమే పని దొరుకుతుంది అని అన్నారు. గతంలోఏడాదిపొడవునా పని కల్పించేవారు. ఇప్పు డు వ్యవసాయ రద్దీసమయంలో 60 రోజుల పాటు పనిని నిషేధించారనీ అన్నారు. దీనివల్ల పప్రజలు తక్కు వవేతనానికి, కనీస వేతనం కంటేతక్కు వ ధరకేవ్యవసాయ కూలీలుగా వెళ్లాల్సి న పరిస్థితి ఏర్పడుతుంది అని అన్నారు. గతంలో: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నిర్ణీత వీ+చీ=జు+ూ వేతన రేటు ఉండేది అని ఇప్పు డు ఖచ్చి తమైన వేతన రేటు లేదు అని కేంద్రం పంచాయతీకి ఎంత నిర్ణయిస్తేఅంత మాత్రమే ఉంటుందని అన్నారు. గతంలో గ్రామ సభ మరియు పంచాయతీలే స్థానిక పనులను, ఆస్తులను నిర్ణయించేవి,ఇప్పు డు నిధులు, పనులు మరియు ఆస్తులను కేంద్రపభ్రుత్వమే నిర్ణయిస్తుందని మీ పంచాయతీ ఎంపిక కాకపోతే, అక్కడ పనులు ఉండవు అని అన్నారు. గతంలో కేంద్రమే వేతనాలు చెల్లించేదని ఆలస్యమైతేపరిహారం కూడా ఇచ్చేదని అన్నారు. ఇప్పు డు: కేంద్రం 60% మాత్రమే ఇస్తుందనీ రాష్ట్రాలు 40% భరించాలనీ రాష్ట్రాల వద్ద నిధులు లేకపోతే వేతనాల్లో జాప్యం పెరిగి ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఫలితంగా వీబీ గ్రామ్జి వల్ల నిరుద్యోగం పెరుగుతుందని, కనీస వేతనం లేకుండా ప్రజలు శ్రమ దోపిడీకి గురయ్యే అవకాశం ఉందని అన్నారు. పట్టణానికి వలసలు పెరిగి స్థానిక జీవనోపాధి దెబ్బతినే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పనులు నిర్ణయించే అధికారాన్ని గ్రామపంచాయతీలు కోల్పోతాయని అన్నారు.

